ong-10_ong-10.qxd 2/11/2026 12:55 AM Page 1



మొదటి పేజీ తరువాయిలు

## విశాఖలో తాత్కాలిక రైల్వే జోన్ కార్యాలయాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ప్రతిపాదన..

(18517/18518) రైళ్లకు హాల్టింగ్ కు అనుమతించాలని కోరారు.. దువ్వాడ రైల్వే స్టేషన్లలోవందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు (20833/20834 మరియు 20707/20708) స్టాపేజ్ కల్పించాలన్నారు...దీనివల్ల విశాఖపట్నం నగరం , పరిసర ప్రాంతాల ప్రజల ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగవుతాయన్నారు..అలాగే, వైద్య, విద్యా, అత్యవసర ప్రయాణ అవసరాల దృష్ట్యా విశాఖపట్నం మీదుగా వెళ్లే రైళ్లలో ఎమర్జెన్సీ కోటా పెంచాలని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు...ఇంకా, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజల భద్రతను మెరుగుపరిచేలా బహుళ రైల్వే అండర్ బ్రిడ్జులు, రైల్వే ఓవర్ బ్రిడ్జులు, నిర్మించాలని గౌరవ మంత్రిని కోరారు.ఈ సందర్భంగా గౌరవ రైల్వే శాఖ మంత్రి అన్ని అంశాలను శ్రద్ధగా విని, విశాఖ కు పెరుగుతోన్న ప్రాధాన్యత దృష్ట్యా రైల్వే ప్రయాణికుల హితాన్ని దృష్టిలో ఉంచుకొని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## రాజ్యసభ రేసులో చింతకాయల విజయ్ ?

విమర్శలకు సమర్థంగా సమాధానం ఇచ్చిన నేతల్లో విజయ్ ఒకరిగా గుర్తింపు పొందారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా విజయ్ పేరు వినిపించడం కూడా ఆయన అవకాశాలను బలోపేతం చేస్తున్న అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. గత ఎన్నికల సమయంలో వ్యక్తిగత రాజకీయ అవకాశాల కంటే పార్టీ ప్రయోజనాలను ముందుంచిన తీరు అధిష్టానాన్ని ఆకట్టుకున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఉత్తరాంధ్రలో చింతకాయల కుటుంబానికి ఉన్న రాజకీయ చరిత్ర, నర్సీపట్నం ప్రాంతంలో వారి బలమైన పట్టు కూడా సమీకరణాల్లో కీలకంగా మారవచ్చని అంచనా. రాష్ట్ర స్థాయిలో స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు కొనసాగుతుండగా, కేంద్ర స్థాయిలో రాజ్యసభ ద్వారా విజయ్ పార్టీ తరఫున వాణిని వినిపిస్తే ప్రాంతీయసామాజిక సమతుల్యత సాధ్యమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.యువతకు దగ్గరగా ఉండే, నూతన రాజకీయ ధోరణులను అర్థం చేసుకునే నాయకులను ముందుకు తీసుకురావాలన్న వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం ఉండొచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉన్నప్పటికీ, రాజ్యసభ రేసులో చింతకాయల విజయ్ పేరు బలంగా వినిపిస్తుండటం మాత్రం నిజం.మొత్తానికి, యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ భవిష్యత్ తరాల కోసం పార్టీ బలమైన జాతీయ వేదికను సిద్ధం చేసుకుంటోందనే సంకేతాలుగా ఈ పరిణామాలను చూడవచ్చు.

## ప్రగతి పథంలో గాజువాక.. అభివృద్ధిలో ఏ ప్లస్ మార్క్!

ముందుకు పోవడమే కాకుండా.. నా కార్యకర్త కార్యక్రమంతో పార్టీశ్రేణులను ఉత్తేజ పెట్టడంతో సమర్థవంతమైన నాయకుడుగా దూసుకు పోతూ అధిష్టానంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తనకు రాష్ట్ర ప్రజలిచ్చిన"అత్యధిక మెజార్టీ" రానున్నరోజులలో కొనసాగేలా నియోజకవర్గంలో ప్రతీ గడపనుతడుతూ ప్రజలమనసును దోచుకుంటున్నారు. మాటలు తక్కువ...పని తనం ఎక్కువ ఉండే అతని స్టయిల్ అటు ప్రజలలో ఇటు పార్టీలో మరింత అంచనాలు పెంచింది. కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధిని కూడా జోడించి 92 శాతం స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. "గాజువాకను రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే నెంబర్1 నియోజకవర్గంగా మారుస్తా" అన్న"పల్లా ధీమాను చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పల్లా "అద్భుత ఆలోచన ప్రకృతి మురళి ప్రణాళి!...ఈ అద్భుత ప్రగతి వెనుక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మార్గదర్శకత్వంతో పాటు, ఆయన బంధువు ప్రకృతి మురళి కృషిని నియోజకవర్గ ప్రజలు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు. ఎమ్మెల్యేకు, ప్రజలకు మధ్య దృఢమైన వారధిగా ఉంటూ, ప్రతి సమస్యను పల్లా దృష్టికి తీసుకెళ్లడంలో మురళి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఫీల్డ్ లెవల్ పర్యవేక్షణ....నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం, బాధితుల వినతులను తక్షణమే పరిష్కరించడంలో మురళి తనదైన శైలిలో ఖిహ్యాండ్ఖి చూపిస్తున్నారు. పల్లా శ్రీనివాసరావు రాష్ట్రఅధ్యక్షులుగా బిజీలో ఉన్నప్పటికీ, నియోజకవర్గ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులు కుంటుపడకుండా మురళి అప్రమత్తంగా వ్యవహరించడం ఖిఏ ప్లస్ఖి గ్రేడ్ సాధించడానికి ఒక ప్రధాన కారణమని కేడర్ చర్చించుకుంటోంది.దేశంలోనే మేటిగా నిలిపే దిశగా.......రెండో ర్యాంకుతో సరిపెట్టుకోకుండా, అగ్రస్థానమే లక్ష్యంగా పల్లా టీం ముందుకు సాగుతోంది. పరిశ్రమల ప్రాంతమైన గాజువాకలో కాలుష్య నియంత్రణ, మెరుగైన రహదారులు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు ఈ విజయోత్సాహంతో పండుగ చేసుకుంటున్నారు. పల్లా శ్రీనివాసరావు సమర్థత, ప్రకృతి మురళి సమన్వయ చాతుర్యం వెరసి గాజువాక నేడు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది.

## శ్రీవారి లడ్డూపై కూటమి అబద్ధాల వేట!

ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా.. తిరిగి ఆయనపైనే అక్రమ కేసులు పెట్టడం రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలనకు అద్దం పడుతోందన్నారు. రాజకీయాల కోసం దేవుడిని, భక్తుల మనోభావాలను వాడుకుంటున్న కూటమి నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.స్టీల్ ప్లాంట్‌ను గాలికి వదిలేశారు: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్నా పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదని దేవన్‌రెడ్డి ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. వెన్నుపోటు రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన రీతిలో శిక్ష విధిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొహమ్మద్ ఇమ్రాన్, మార్టుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మెట్రో స్పీడ్!

సమకూరునున్నట్టు తెలుస్తోంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారాల ద్వారా అందించనున్నాయి. అయితే, భవిష్యత్ దశల్లో వైజాగ్ సబర్బన్ జోన్లు, ఐటీ కారిడార్లు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించేందుకు దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికలు ఉన్నాయి.మూడు కారిడార్లలో 42 స్టేషన్లు..మొదటి దశలో జరగనున్న మూడు కారిడార్లలో విస్తరించి ఉన్న సుమారు 42 ఎలివేటెడ్ స్టేషన్లు ఉంటాయి. ఈ స్టేషన్లు వ్యూహాత్మకంగా రవాణా కేంద్రాలు, విద్యా సంస్థలు, వాణిజ్య ప్రాంతాలు, సాంస్కృతిక ప్రదేశాలను కలుపుకొని కారిడార్లను రూపొందించారు. మెట్రో కారిడార్లు తరచుగా అభివృద్ధికి హాట్‌స్పాట్‌లుగా మారనున్నాయి. వైజాగ్‌లో, గాజువాక, ఎనఏడి జంక్షన్, ఎంవీపీ కాలనీ, మద్దిలపాలెం వంటి ప్రాంతాలలో మెట్రో స్టేషన్లు పనిచేసిన తర్వాత కొత్త నివాస ప్రాజెక్టులు, కార్యాలయ కేంద్రాలు, వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉంది. ఈ కారిడార్లలో ఒకటి ఆర్కే బీచ్, చుట్టుపక్కల సాంస్కృతిక ప్రాంతాలను కలుపుకొని ప్రతిపాదనలను సిద్ధం చేసింది.త్వరలోనే పనులు ప్రారంభం..విశాఖ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో.. మెట్రో ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)లో రూపొందించిన కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే జీవీఎంసీ అధికారులు మార్కింగ్ చేయడం కూడా జరిగింది. మార్కింగ్ చేసిన ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు అనుమతులను సైతం తిరస్కరిస్తోంది. అయితే.. మరో నాలుగైదు నెలల్లో"మెట్రో నిర్మాణ పనులు ఒక కొలిక్కి వచ్చే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

## మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం



ముడసర్లోవలో వర్కింగ్ విమెన్స్ హాస్టల్ భవనాలను నిర్మిస్తున్నట్టు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పనులు వెల్లువలా జరుగుతున్నాయని, భీమిలి నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వార్డుల నుంచి ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులను ఆమోదించాలని కమిషనర్ ను కోరారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో మధురవాడ ప్రాంతంలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ఊపిరి పోసుకుంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ పీవీవీ సత్యనారాయణరాజు, జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, వాండ్రాసి అప్పలరాజు, అచ్యుతరావు, మామిడి దుర్గారావు, బోయి రమాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు. 7వ వార్డులో రూ.3.63 కోట్లతో అభివృద్ధి పనులుజీవీఎంసీ 7 వ వార్డు పరిధిలో రూ. 3.63 కోట్లతో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. నగరంపాలెం ముత్యాలమ్మ ఆలయం వద్ద రూ. 50 లక్షలతో రోడ్డు.. మొగదారమ్మ కాలనీలో రూ. 50 లక్షలతో మరో రోడ్డు నిర్మిస్తున్నారు. ఆర్టీసీ కాలనీ పార్కు, కళానగర్ పార్కులకు చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు పార్కు లోపల వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 48 లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నారు. ఎన్.జి.ఓ. కాలనీలో.. వాంబే కాలనీలో.. ఒక్కొకటి రూ. 49 లక్షలతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులను నిర్మిస్తున్నారు. మిథిలాపురి ఉడా కాలనీ, బింద్రా నగర్, కృష్ణా నగర్ లలో ఒక్కొక్కటి రూ.19 లక్షలతో డ్రెయిన్లు, కల్వర్టులు ప్రతిపాదించినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలి

గాజువాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



హిందూ దేవాలయాలకు ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తి కల్పించి, స్వయంప్రతిపత్తి ఇవ్వాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) డిమాండ్ చేసింది. విజయవాడ సత్యనారాయణపురంలో మంగళవారం నిర్వహించిన "నూతన ముసాయిదా చట్టం అవగాహన సదస్సులో మాజీ ఐఏఎస్ అధికారులు ఎల్వీ సుబ్రహ్మణ్యం, జె.ఎస్.వి. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. బ్రిటీష్ కాలం నాటి దేవాదాయ చట్టాల వల్ల ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ఆదాయమే లక్ష్యంగా పాలన సాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రమేయం లేని ధర్మకర్తల మండలి ద్వారానే ఆలయాల నిర్వహణ జరగాలని, కేవలం హిందువులనే ఉద్యోగులుగా నియమించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ కల్తీ పేరుతో చంద్రబాబు రాజకీయాలు

### - జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు

విశాఖపట్నం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



తిరుమల లడ్డూ కల్తీ పేరుతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా కూటమి నాయకులు శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని, పాలనలో ఘోరంగా విఫలమైన చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేక వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని విశాఖపట్నం జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డూ వ్యవహారంతో చంద్రబాబు వికృత రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయని ధ్వజమెత్తారు. తన అసమర్థత బయట పడకుండా ఏడాదిన్నరగా కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరుడిని రాజకీయాల్లోకి లాగుతూ చంద్రబాబు పబ్బం గడుపుతున్నాడని, శ్రీవారిని రాజకీయాల్లోకి లాగి లబ్ధి పొందాలని చూడటం సిగ్గచేటన్నారు. తిరుమలపై చంద్రబాబు, పవన్ కళ్యాన్ అండ్ కో చేస్తున్న దుష్ప్రచారాలకు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు సీఎంగా ఉండగా టీటీడీ రిజెక్టు చేసిన ట్యాంకర్లు దొడ్డి దారిన ఎలా ప్రవేశించాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. బోలేబాబా డెయిరీకి కూడా గతంలో చంద్రబాబు సీఎంగా ఉండగానే అనుమతి లభించిందని, అంతేకాకుండా ఎన్నికల సమయంలో 2019 ఏప్రిల్ లో 82 వేల కేజీల నెయ్యి సప్లై ఆర్డర్ ఎలా ఇచ్చారని నిలదీశారు. దీనిపై సీబీఐ సిట్ చార్జిషీట్ లో అనుమానాలు వ్యక్తం చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆలయ ప్రతిష్టను దిగజార్చారుస్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని ఏడాది క్రితం సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేసే స్థాయికి తీసుకొచ్చాయి. ఆలయ ప్రతిష్టను దిగజార్చేలా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడిన సీబీఐ సిట్ చార్జిషీట్ తప్పని తేల్చడంతో కూటమి ప్రభుత్వం ఇరకాటంలో పడింది. తప్పును చేశామని అంగీకరించి శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి.. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ , జిల్లా మహిళా అధ్యక్షురాలు పెడాడ రమణి కుమారి పాల్గొన్నారు

## శ్రీనగర్ అంగన్వాడీలో 0-5 ఏళ్ల పిల్లలకు ఉచిత ఆధార్ క్యాంప్

గాజువాక,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



:కేంద్ర ప్రభుత్వం సీఎస్‌సీ ద్వారా అంగన్వాడీల్లో ప్రతినెల నిర్వహిస్తున్న ఉచిత ఆధార్ నమోదు కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గం 71వ వార్డు శ్రీనగర్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో 0–5 సంవత్సరాల చిన్నారులకు ఉచిత ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు, ఆధార్ అధికారి చదరం తులసిరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ, 0–5 ఏళ్ల వయసున్న ప్రతి చిన్నారి ఈ సదవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ క్యాంప్‌కు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తమ చిన్నారులతో హాజరయ్యారు. శ్రీనగర్‌తో పాటు శ్రీరాంనగర్, దుర్గానగర్, కర్నవాణిపాలెం, సుందరయ్య కాలనీ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఆధార్ సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తులసి మేడం, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు కార్మికుల పోరుబార్యాలీని జయప్రదం చేయండి: సీఐటీయూ

గాజువాక, ఫిబ్రవరి10,ప్రభాతవార్త :



కొత్త లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు ఒరిగేదేమీ లేదని, వాటికి వ్యతిరేకంగా బుధవారం చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పిలుపు నిచ్చింది. మంగళవారం చినగంట్యాడలో నిర్వహించిన జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్ల సమావేశంలో యూనియన్ నేతలు పి.వెంకటరెడ్డి, టి.నూకరాజు మాట్లాడారు. కొత్త చట్టాలతో పని గంటలు పెరిగి, పని భద్రత కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా ఉదయం 10 గంటలకు కొత్త గాజువాక పెట్రోల్ బంక్ నుంచి నిర్వహించే ర్యాలీలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## విదేశీ డేటా ఎంట్రీ మాయతో యువత మోసం

### చైనా సైబర్ స్కామ్ కంపెనీలకు తరలింపు కృష్ణ జిల్లా ఏజెంట్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



తక్కువ చదివినా విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ నిరుద్యోగ యువకులను మభ్యపెట్టి, కంబోడియా, మయాన్మార్, బ్యాంకాక్, లాఓస్ వంటి ఆగ్నేయ దేశాల్లోని చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీలకు తరలిస్తున్న ఏజెంట్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కోనసీమ జిల్లాకు చెందిన ఒక ఏజెంట్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, తాజాగా కృష్ణ జిల్లాకు చెందిన మరో ఏజెంట్‌ను అరెస్ట్ చేశారు.కేసు వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం జిల్లాకు చెందిన ఓ యువకుడికి టెలిగ్రామ్ ద్వారా మయాన్మార్‌లో డేటా ఎంట్రీ ఉద్యోగం ఉందని చెప్పి ఇంటర్వ్యూ నిర్వహించి అక్కడికి తీసుకువెళ్లారు. అనంతరం అతడిని చైనా వారు నిర్వహిస్తున్న సైబర్ స్కామ్ కంపెనీలో పనిచేయించారని పోలీసులు తెలిపారు.2025 అక్టోబర్ నెలలో మయాన్మార్‌లో మిలిటరీ అధికారులు ఆ సంస్థపై దాడులు నిర్వహించి బాధితులను కస్టడీలోకి తీసుకున్నారు. సుమారు 30 రోజుల అనంతరం ఇండియన్ ఎంబసీ జోక్యంతో బాధితులను భారత్‌కు పంపించారు. సోషల్ మీడియా ద్వారా సైబర్ మోసాలు మయాన్మార్‌లోని చైనా ఆధారిత స్కామ్ కంపెనీల్లో పనిచేస్తున్న యువకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా అమాయకులను మోసం చేయించేలా స్క్రిప్టులు అందజేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.అంతేకాకుండా, భారతదేశంలో విదేశాలకు వెళ్లాలనుకునే యువకులను మాయ మాటలతో రప్పించి, ఒక్కొక్కరిని రెండు లక్షల రూపాయలకు చైనా స్కామ్ కంపెనీలకు అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఫిర్యాదుతో వెలుగులోకి ఇటీవల విశాఖపట్నం నుంచి కొందరు యువకులు మయాన్మార్ వెళ్లి మోసపోయి, ఇండియన్ ఎంబసీ సహాయంతో తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టగా, పిల్లి అవినాష్ అనే వ్యక్తి ఇంటర్వ్యూలు నిర్వహించి మయాన్మార్‌కు పంపినట్లు తేలింది. దీంతో అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల హెచ్చరిక మయాన్మార్, కంబోడియా, వియత్నాం, లాఓస్ వంటి దేశాలకు వెళ్లి భారతదేశానికి వ్యతిరేకంగా స్కామ్ ఉద్యోగాలు చేయవద్దని పోలీసులు హెచ్చరించారు. విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ మభ్యపెడితే నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఇలాంటి స్కామ్ ఉద్యోగాల్లో పాల్గొంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై [illegible] కి గానీ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930,కమిషనర్ ఆఫ్ పోలీస్ 7995095799 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## 12న సమ్మెను జయప్రదం చేయండి

గాజువాక,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



:కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం సాయంత్రం షిప్‌యార్డ్ గేట్ నుంచి శ్రీహరిపురం జింక్ గేటు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణమూర్తి, జగ్గునాయుడు మాట్లాడారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, హెచ్‌పీసీఎల్, షిప్‌యార్డ్ కార్మికులు సమ్మెలో పాల్గొని హక్కులను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బూసి వెంకటరావు, భోగవిల్లి నాగభూషణం, అనిల్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను సృష్టించుకోవడమే నాయకత్వం

గాజువాక,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త



వచ్చిన అవకాశాలను వదులుకోకుండా, సొంతంగా అవకాశాలను సృష్టించుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. శ్రీహరిపురం భాష్యం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థుల క్రమశిక్షణకు ఈ వేడుకే నిదర్శనమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఐదో తరగతి విద్యార్థులకు కాన్వకేషన్ పద్ధతిలో ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ హరీష, వంశీ రామ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థి ఆచూకి లభ్యం

ఆనందపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ చీమలమెట్టపాలెంలో అదృశ్యమైన విద్యార్థి ఆచూకి లభ్యమైనట్టు సిఐ వాసునాయుడు తెలిపారు. వివరాలిలాఉన్నాయి. బోడసింగి వినయ్ (20) అనే విద్యార్థి గత నెల 29న అన్నవరం వెళ్తున్నానని చెప్పి వెళ్లి పోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లి వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ మేరకు వినయ్ ఆచూకి లభ్యం కావడంతో మంగళవారం సిఐ వాసు నాయుడు ఆదేశాల మేరకు వినయ్ ను ఎస్ఐ హరీష్ తల్లి దండ్రులకు అప్పగించారు.

## గెడ్డల్లో చెత్త వేస్తే చర్యలు: జెడ్సీ హేమావతి



గాజువాక,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :ప్రధాన గెడ్డల్లో వ్యర్థాలు వేయకుండా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కె.హేమావతి ఆదేశించారు. మంగళవారం ఆమె 58వ వార్డు పరిధిలోని రామనగర్, గొల్లలపాలెం, పిలకవానిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలు, గెడ్డల నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గెడ్డల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల కలిగే ఇబ్బందులను ప్రస్తావిస్తూ, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించరాదని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా సహకరించి వ్యర్థాలను గెడ్డల్లో వేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఓబి, ఉడా బ్రాంచ్‌లో ఘనంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

వియంఆర్‌డిఎ కార్యాలయంలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 90వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వియంఆర్‌డిఎ చైర్మన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 90 వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ దేశ బ్యాంకింగ్ రంగంలో ఐఓబికు ఉన్న చరిత్ర, సేవలు ఆదర్శప్రాయమైనవి కొనియాడారు. విశాఖపట్నం జగదీతి బ్రాంచ్ లో వ్యవస్థాపక దినోత్సవాన్ని జరపటం ఆనందకరం గా ఉందన్నారు. ప్రజల విశ్వాసమే ఐఓబి యొక్క అసలైన బలమని పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలతో పాటు, సామాజిక బాధ్యతలో ఐవీఓబీ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. అనంతరం బ్యాంకు ఆవరణలో నిర్వహించిన ఉచిత దంత మరియు కళ్ళ వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ జాయింట్ కమీషనర్ కె.రమేష్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ హరి ప్రసాద్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మీ, బ్యాంక్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు




CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VEGI GANESH S/O VEGI SATYANARAYANA previously called VEGI GANAPATI R/O 1-203, ARJUNUDU-PALEM, IRAGAVARAM, WEST GODAVARI, now changed my name from VEGI GANAPATI to VEGI GANESH. Henceforth I will be called as VEGI GANESH for all purposes.
(Ro.No. 42507)

★ I, BHEESETTI BHARGAVI SUNITHA W/O BHEESETTI CHIRANJEEVI GANGADHAR previously called BHARGAVI SUNEETHA DODDI R/O 16-32, MANGALAVARAPU PETA, MUNAGAPAKA, ANAKAPALLI, now changed my name from BHARGAVI SUNEETHA DODDI to BHEESETTI BHARGAVI SUNITHA. Henceforth I will be called as BHEESETTI BHARGAVI SUNITHA for all purposes.
(Ro.No.42518)

★ I, KAMBAM YOGABHISHEK S/O SURESH KUMAR REDDY KAMBAM previously called YOGAABHISHEK REDDY KAMBHAM R/O PLOT NO. 53, LAKSHMI NILAYAM, PRASHANTHI NAGAR, KOMMADI, VIZAG now changed my name from YOGAABHISHEK REDDY KAMBHAM to KAMBAM YOGABHISHEK. Hence forth I will be called as KAMBAM YOGABHISHEK for all purposes.
(Ro.No. 42520)

★ I, SNEHA ANAND, mother of YENUGUTHATI KIIRTANIYA D/O SASHIDHAR YENUGUTHATI previously called YENUGUTHATI KIIRTANA R/O 38-19-10/3,JYOTHI NAGAR, MARRIPALEM, VIZAG now changed my daughter name from YENUGUTHATI KIIRTANA to YENUGUTHATI KIIRTANIYA Henceforth my daughter will be called as YENUGUTHATI KIIRTANIYA for all purposes.
(Ro.No. 42509)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఆటోలో పరిమితికి మించిన విద్యార్థులు...

### ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది ?..



ఎలమంచిలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను తీసుకు వస్తున్న ఆటోలు పరిమితికి మించి విద్యార్థులను ఆటోలో ఎక్కించుకొని ఆటో డ్రైవర్లు తరలిస్తున్న పోలీస్ అధికారులు మాత్రం తనకి ఏమీ తెలియదు అంటూ వ్యవహరిస్తున్నారు. ఆటోలోని డ్రైవర్ విద్యార్థులు ఆటోడ్రైవర్ పక్కన సీట్లలోని వెనుకన డోర్ దించి మరి కూర్చోబెట్టుకుని తీసుకుని వస్తున్నారు. కనీసం డ్రైవర్ ఆటోని ముందుచూపుతోటే తప్ప ఇరువైపులా ఏ వాహనాలు వస్తున్నది అన్నది గమనించే అవకాశం కూడా లేదు. అనుకోని ప్రమాదం జరిగితే పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. మరి పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు మద్యం తాగి వాహనాలు నడిపే వారి పైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారే తప్ప తమ ముందు నుండే పరిమితికి మించి ఆటోలోని విద్యార్థులను ఎక్కించుకుని వెళు తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా తీరు దీని వెనుక అంతర్గతం ఏమిటని సందేహం ప్రతి ఒక్కరిలోనీ నెలకొంది. ప్రైవేటు పాఠశాలలోనే ఇక చెప్పనే చెప్పనక్కర్లేదు ఒక్కొక్క ఆటోలోని 15 నుండి 20 మంది విద్యార్థులను తరలిస్తున్నారు. వారి బ్యాగులను ఆటోకి ఇరువైపులా బయటికి తగిలించడం వల్ల ద్విచక్ర వాహనాలు మీద వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. విద్యార్థులతో వెళ్లే ఆటోలు అతివేగంగా వెళ్లడం కొసమెరుపు. ఇప్పటికైనా పోలీసులు అధికారులు తక్షణం స్పందించి పరిమితికి మించిన విద్యార్థులను ఎక్కించుకున్న ఆటోలపై చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు. పట్టణంలోనే కాకుండా జాతీయ రహదారి మీద కూడా పరిమితికి మించి ప్రయాణికులతో ఆటోలు తిరుగుతున్నాయి.

## పదవతరగతి, ఇంటర్మీడియెట్లలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

### 100 రోజుల ప్రణాళిక ఖచ్చితంగా అమలుచేయాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)



పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధిం చాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వసతి గృహాల అధికారులు, సంక్షేమ అధికారులు, మం డల విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి, విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ రానున్న30 రోజులు ఈ విద్యా సంవ త్సరంలో చాలా కీలకమని, విద్యార్థులు శతశాతం ఉత్తర్ణత సాధించుటకు రూపొందించిన వందరోజుల ప్రణా ళికను విజయవంతంగా అమలుచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలి పారు. ఎక్కువ ఎ-గ్రేడ్ లు సాధించేలా కృషిచేయాలన్నారు. ముఖ్యంగా డి-గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన 30రోజుల ప్రత్యేక ప్రణాళిక ద్వారా వారిని చదివించి ఉత్తీర్ణులయ్యేలా కృషిచేయాలని తెలి పారు. చదువులో వెనుకబడిన సుమారు 300 రెగ్యులర్ విద్యార్థిని, విద్యార్థులను దగ్గరలో గల వసతిగృహాల కు పంపించడం జరిగిందని, వారిపై ప్రత్యేక శ్రద్దవహించి చదివించాలని ఆదేశించారు. వసతిగృహాల నిర్వ హణ గూర్చి మాట్లాడుతూ వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శద్దవహించాలని ఆదేశించారు. నాణ్యమైన ఆహారం, శుభ్రమైన మంచినీరు అందించాలని, పారిశుద్యం పాటించాలని తెలిపారు. ఏపూట వండిన ఆహార పదార్ధాలను ఆపూటమాత్రమే వండి, వడ్డించాలని, ఎక్కడైనా ఫుడ్ పాయిజను సంఘటనలు జరిగితే సంబంధిత వసతి గృహ అధికారులే బాద్యులని, వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావునాయుడు, సాంఘీక సంక్షేమ అధికారి వరబాబు, వెనుకబడిన సంక్షేమశాఖ అధికారి శ్రీదేవి, వసతి గృహాల అధికారులు, సంక్షేమ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## 12న ఆటో అండ్ మోటార్ కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

ఎలమంచిలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




దేశవ్యాప్త ఆటో మోటార్ కార్మికుల ఈనెల 12 గురువారం తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయా లని జిల్లా ఆటో అండ్ మోటార్ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆటో స్టాండ్ వద్ద డివిజన్ ఆటో అండ్ మోటార్ కార్మికుల విస్తృత సమావేశంలో ఏసుదాసు మాట్లాడుతూ ఆటో, మోటార్ వాహనాలకు ఎఫ్‌సి, డ్రైవింగ్ లైసెన్స్ చేయుటకు ప్రైవేట్ సంస్థలు కు ఇచ్చిన అనుమతులు రద్దుచేసి పెట్రోలు డీజిల్ వాహన విడిభాగాలు టోల్ ప్లాజాఫీజులు భారీగా పెంచి వాహనదారులపై ఆర్థిక బారాలు వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా డ్రైవర్ల హక్కుల సాధనకై రాష్ట్ర ఫెడరేషన్ పిలుపుమేరకు ఈ నెల 12వ తేదీన జరిగే ఆటో మోటార్ కార్మికుల సమ్మెలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ సమావేశం అధ్యక్షత వహించిన ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమల్ల నాగేశ్వరరావు (నాగు)వివిధ స్టాండ లనుంచి వచ్చిన నాయకులు బంగారు అప్పలనాయుడు విశ్వనాథం దుర్గారావు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ జాతర పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)



ఈ నెల 12న పట్టణంలోని విజయ రామరాజు పేట ప్రాంతంలో వేంచేసి యున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో భాగంగా మంగళ వారం స్థానిక నరసింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు విజయరామరాజుపేట గ్రామ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) తనయుడు ముత్యాల రాజేష్ (రాజా బాబు)ను కలిసి, పండుగ తాలూకా విశేషాలను వివరించారు. అలాగే జాతరలో నిర్వహించే ప్రోగ్రాముల కోసం తెలియ జేశారు. దీనిలో భాగంగా ఎంవిఆర్ తనయుడు ముత్యాల రాజేష్ (రాజాబాబు) చేతుల మీదగా అమ్మవారి మహోత్సవపు కరపత్రాలను ఆవిష్కరించారు. కుటుంబ సమేతంగా అమ్మవారి మహోత్సవానికి విచ్చేసి, అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగాగా కమిటీ సభ్యులు కోరారు. విజయరామరాజుపేట గ్రామ కమిటీ , ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ హెచ్చరించారు. మంగళవారం స్థానిక డిసి ఎం ఎస్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సిఐ వెంకట్ నారాయణ ఎస్సై శేఖరం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్టీఆర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న అంబులెన్స్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, అనకాపల్లి మార్కెట్‌కు వస్తున్న లారీ డ్రైవర్లు, వ్యాన్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తమ తమ వాహనాలను అనకాపల్లి ఓల్డ్ మార్కెట్ సమీపంలో ఉన్న డీసీఎం స్థలంలో మాత్రమే పార్క్ చేయాలని, రహదారులపై లేదా ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపివేయరాదని స్పష్టంగా సూచించారు. అనధికారికంగా వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ముఖ్యంగా అత్యవసర వాహనాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## మహాశివరాత్రికి కళ్యాణపు లోవకు ప్రత్యేక బస్సులు

చోడవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికాంత్ మండలం కళ్యాణ్ లోవలో జరిగే శ్రీ శ్రీ కళ్యాణ పోతురాజు బాబు మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. దాంట్లో భాగంగా మంగళవారశీ నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి ఆర్టీసీ బస్సు రప్పించి గుడి చుట్టూ ఉన్న రింగురోడ్లో ట్రైలర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా భక్తులకు ఎటువంటి రవాణా సౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఎండిఒ, మేనేజర్ కొత్తకోట సిఐ ఎస్ఐ, ఆలయ చైర్మన్ గోరా సంజీవ్ రావికమతం మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు బంటు శ్రీనివాసరావు కర్రి అర్జున వెదురు పత్తి వెంకటాచారి గోకవాడ రమణ టిడిపి పార్టీ లీడర్స్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జేసీగా సౌర్య మాన్ పటేల్



అనకాపల్లి (కలెక్టరేట్), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సౌర్య మాన్ పటేల్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సౌర్య మాన్ పటేల్ 2021 సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 281వ ర్యాంక్ సాధించారు. ఐఐటీ కాన్పూర్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన గతంలో పాడేరు సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. ఈ పోస్టుకు తొలుత మల్లవరపు సూర్య తేజను నియమించినప్పటికీ, వ్యక్తిగత కారణాల వల్ల ఆయన జాయిన్ కాలేదు. దీంతో సూర్య తేజను ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కోట్ని వీధి నుండి రింగ్ రోడ్డు వరకు 50 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం : మాదంశెట్టి నీలబాబు



అనకాపల్లి ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఎంతోకాలంగా కోట్ని వీధి డ్రైనేజీ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న ప్రజలు ఆశలు నెరవేరేయని, ఎట్టకేలకు టెండర్లు పూర్తి చేసి నిర్మాణం చేపట్టడానికి మంగళవారం 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు కూటమి నాయకులతో కలిసి కోట్ని వీధి నుండి మొదలయ్యే కాలువ దగ్గర కొబ్బరికాయ కొట్టి ప్రారంభించామని వార్డ్ అధ్యక్షులు తలారి ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ కార్పొరేటర్ చిన్నతల్లి వార్డు ప్రజల అభ్యర్థన మేరకు 50 లక్షల నిధులు మంజూరు చేసినప్పటికీ మూడుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ ఎవరూ దాఖలు చేయలేదని 25 సంవత్సరాలగా ఎదురు చూస్తున్న కాలువ మరమ్మతులకు ఎట్టకేలకు టెండర్ అగ్రిమెంట్లు పూర్తిచేసి పనులు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని, ఇది కూటమి నాయకులకు గర్వకారణమని, ముఖ్యంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మేయర్ పీల శ్రీనివాస రావు తెలుగుదేశం అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, నిధులు మంజూరుకు సహకరించారని వారికి వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్, కోట్ని రాంబాబు, పిల్లా తారకేశ్వరరావు, కాండ్రేగుల జగదీష్, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు నైతిక విలువలు పాటించాలి

అనకాపల్లి ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



విద్యతోపాటు నైతిక విలువలు పాటిస్తేనే మనం నేర్చుకున్న విద్యకు విలువ ఉంటుందని సత్యదేవ్ హాస్పిటల్ సీఈవో బి.లక్ష్మీ నరసింహ రావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో విద్యార్థుల అకాడమిక్ ప్రయాణానికి శుభారంభంగా క్యాపింగ్ అండ్ లాంప్ లైటింగ్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ఫౌండర్స్ ఆఫ్ శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పొలమర శెట్టి సత్యనారాయణ, సన్మాడు, ముఖ్య అతిథి సత్య దేవ్ హాస్పిటల్ సీఈవో బి లక్ష్మీ నరసింహారావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ దీపం జ్ఞానానికి, సేవకు, క్రమశిక్షణకు ప్రతీక అని, విద్యార్థులు కష్టపడి చదువుతూ సమాజానికి సేవ చేసే ఉత్తమ వృత్తి నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ పి అచ్చు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దీప ప్రజ్వలన కార్యక్రమం విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ నరేంద్ర కుమార్, పి చాందిని, డైరెక్టరేట్పి ఆదినారాయణ , ప్రిన్సిపల్ యు. రోజా, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన అండగా నిలుస్తుంది.



అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి భరోసా కల్పించారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## దళిత రైతులకు న్యాయం చేయాలి - ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం డిమాండ్

రాంబిల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో తమ డీ- పట్టా భూములు అన్యాయంగా లాక్కుంటున్నారని నిరసిస్తూ నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న దళిత రైతులు ను మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం కలిసి మద్దతు తెలి పారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన డి-పట్టా భూముల్లో కుటుంబ సమేతంగా జీవనోపాధి పొందుతున్న దళిత రైతులకు న్యాయం చేయాలని ఆమె కోరారు, వంశ పారంపర్యంగా ఆ భూములను సాగు చేసుకుంటున్నా దళితులకు అధికారులు అన్యాయం తలపెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజా అవసరాల కోసం ఆ భూములను ప్రభుత్వం తీసుకోవాలని భావిస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు, ఆమె వెంట ఐద్వా మహిళలు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న పాఠశాలల భవనాలు



రాంబిల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాంబిల్లి మండలంలో నాడు - నేడు పథకంలో రెండో విడతగా నిధులు మంజూరైన పాఠశాలల్లో చేపట్టిన భవన నిర్మాణాలు అసంపూర్తిగానే ఉండి పోయాయి, దీంతో విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలు, శిథిలమైన భవనాల్లో తరగతులు బోధిస్తున్నారు. మండలంలో సుమారు 18 పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది, మండల కేంద్రం రాంబిల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు భవనం నిర్మాణానికి రూ 40 లక్షలు, అప్పన్నపాలెం ప్రాథమిక పాఠశాల భవనానికి రూ 33 లక్షలు నాడు నేడు పథకం రెండో విడతగా మంజూరయ్యాయి, ఈ భవనాలతో పాటు మరికొన్ని పాఠశాలల్లో నిధులు విడుదల కాకపోవడంతో అసంపూర్తిగానే మిగిలిపోయాయి, శిథిలమైన భవనాలను తొలగించి కొత్త వాటిని నిర్మించేందుకు నిర్మాణాలు చేపట్టారు, అప్పన్నపాలెం పాఠశాలను అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులతో కలిసి నిర్వహిస్తున్నారు. కొండవారిపాలెంలో భవనం పూర్తిగా శిథిలమైన అక్కడ కొత్త భవనానికి నిధులు మంజూరు కాలేదు, దీంతో ఆ పాఠశాలను పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. బోధనకు సరైన వసతులు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేరుస్తున్నారు, విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి అసంపూర్తి భవనాలును పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంనకు విరాళములు

ఎస్.రాయవరం ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో నూతనంగా అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా ఏకశిలా 18 పడిమెట్లు ప్రారంభంలో కుడి వైపు ఏనుగు, ఎడమ వైపు సింహం రాతి విగ్రహాలు ఏర్పాటుకు సోమిరెడ్డి రాజు, వీర ధర్మరావు, ఆదినాగ మణికుమార్, దుబాసి గంగా భవాని, కర్రు సూర్య కుమారి కుటుంబ సభ్యులు వీటి ఏర్పాటుకు రూ.1,20,000 సోమిరెడ్డి రాజు, బొలిశెట్టి గోవిందరావుకు విరాళం అందజేశారు. బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంకు విరాళంలో అందజేసిన వీరికి అయ్యప్ప స్వామి వారి ఆశీర్వాదములు ఎల్లప్పుడూ ఉండాలని. ఆయురారోగ్యైశ్వర్యాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్ తొలగింపు



గొలుగొండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఏటిగైరం పేట గ్రామంలో ఉన్నా విశాఖ డైరీ పాల సేకరణ భవనం ప్రాంగణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల నమ్మకాల కంటైనర్‌ను రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. ఈ ఆక్రమణపై గ్రామపంచాయతీ సర్పంచ్ బిడజాన రామకృష్ణ ఫిర్యాదు మేరకు తొలగింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామ కంఠంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి పంచాయతీ పాలక మండలి సభ్యులు పాల ఉత్పత్తిదారుల సంఘానికి గ్రామస్తుల ఉపయోగార్థం అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. అయితే ఇటీవల పాము లోకేష్ అనే యువకుడు విశాఖ డైరీ పత్తుల అమ్మకాలపై అక్రమంగా కంటైనర్ ఏర్పాటు చేసి స్థలాన్ని ఆక్రమించినట్లు స్థానికులు తెలిపారు. పాల ఉత్పత్తుల విక్రయాల కోసం పాల సెంటర్ లో ఎదురుగా ఒక భాగంలో రెడీమేడ్ కంటైనర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ కంటైనర్ ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారని పేర్కొంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఫిర్యాదు చేయడంతో, గొలుగొండ తాసిల్దార్ కాకర నూకరాజు, ఆర్ అండ్ బి జెఈ ప్రసాద్, వీఆర్వో రాజుబాబు, గొలుగొండ పోలీస్ సిబ్బంది సమక్షంలో కంటైనర్‌ను తొలగించారు. ప్రభుత్వ స్థలాలపై అనధికారిక నిర్మాణాలను సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా మాత్రమే ప్రభుత్వ స్థలాలు వినియోగించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ రామకృష్ణ తెలిపారు.




## రోడ్లపై చెత్త వేయరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

### డిప్యూటీ ఎంపీడీవో బి.సత్యనారాయణ

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలో గుడివాడ రేవుపోలవరం తిమ్మాపురం, పెదగుమ్మలూరు, గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న పారిశుద్య పనులను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ మంగళవారం పరిశీలిం చారు. రేవుపోలవరం బంగారమ్మ పాలెం ఆర్ అండ్ బి రోడ్‌కు ఆనుకొని ఉన్న చెత్త కుప్పలను రేవుపోలవరం పంచాయతీ సిబ్బంది జె సిబి మరియు ట్రాక్టర్ తో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేయరాదని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రేవుపోలవరం సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ గోవింద్ పంచాయతీ కార్యదర్శిలు చిన్నారావు, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రౌండ్లో క్రికెట్ పోటీలు ప్రారంభం.. హోం మంత్రి "అనిత"కు కృతజ్ఞతలు.!

### ఎస్ఆర్ఆర్ కంపెనీ యాజమాన్యానికి అభినందనలు..

(నక్కపల్లి/ అడ్డరోడ్డు, ప్రభాతవార్త)



రాష్ట్ర హోం మంత్రివంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్ ఆర్థిక సహకారంతో మండలంలోని రాజయ్యపేట గ్రామంలో నూతన క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసిన సందర్భంగా నూతన గ్రౌండ్లో పోటీలను ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు హోం మంత్రి అనిత, ఆర్డీవో వి వి రమణ, ఎస్ ఆర్ ఆర్ కంపెనీ మేనేజర్ రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన క్రికెట్ గ్రౌండ్ ను రాజయ్యపేట గ్రామ పెద్దలు, యువత కలసి నూక తాత పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను గ్రామ పూజారి పిక్కి నాగరాజు చేతుల మీదుగా మంగళవారం ఉదయం ప్రారంభించారు. హోం మంత్రి రాజయ్యపేట గ్రామ యువతకు మొదటి రోజు ప్రారంభించిన సందర్భంగా క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా గూడుపమ్మ తల్లి పండుగ ..

### దర్శించుకున్న వైకాపా నాయకులు

( నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని గుల్లిపాడు గ్రామంలో మంగళవారం జరిగిన గుడుపమ్మ తల్లి పండగ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా నాయకులు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు ,గొర్ల గోవింద తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం.!

(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త )



మహాశివరాత్రి సందర్భంగా జరిగే నూకతాతా జాతర పురస్కరించుకొని మండలంలోని రాజయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు చేశారు. పోటీలు ప్రారంభ సందర్భంగా గ్రామ యువత, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎరిపల్లి నాగేష్, పిక్కి నాగరాజు ,బొంది బాబురావు, కారే వెంకటేష్. మైలపల్లి రాము , శ్రీను వాసుపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## మృతదేహంతో ఉన్న అంబులెన్స్ బోల్తా..

### ఇరువురికి తీవ్ర గాయాలు.!

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద అదుపుతప్పిన మృతదేహంతో వెళుతున్న అంబులెన్స్ బోల్తా పడిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్.రాయవరం మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన చందనాడ మాతయ్య కుమారుడు రైలు ప్రమాదంలో మృతి చెందాడు. పోస్టుమార్టం కోసం కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఆ ప్రమాదంలో డ్రైవర్ బుచ్చితోపాటు మృతుడు తండ్రి రామయ్యకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 10: ( ప్రభాత వార్త)



వీధి కుక్కలు పెరగకుండా చేపడుతున్న చర్యలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక 82 వార్డు, సుశీకరమెట్ట జంక్షన్ లో గల యానిమల్ బర్త్ సెంటర్(గూదీజ) లో కుక్కలకు చేస్తున్న స్టెరిలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, వాటికి కల్పిస్తున్న వసతి, అందిస్తున్న ఆహారం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి, పశుసంవర్ధక శాఖ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే ఫీజు చేయాలి రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### వైకాపా నియోజకవర్గ విద్యార్థి సంఘం కన్వీనర్ " చందు"



(అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటివరకు చెల్లించని రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా విద్యార్థి సంఘం కన్వీనర్ ఎలమంచిలి చందు ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులు ఎదురుచూపులు మిగిలాయే గాని ఇంతవరకు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని, తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, లేనియెడల నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అన్నారు.

## మహాశివరాత్రికి సిద్ధమైన లబ్బర్తి శివాలయం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మహాశివరాత్రి పూజలకు లబ్బర్తి గ్రామ సమీపంలో మదేరు వాగు ఒడ్డున రామ లింగేశ్వరస్వామి ఆలయం సిద్ధమైంది. ఆహ్లాదకర ప్రశాంత వాతావరణంలో ఈ శివాలయం ఉంది. భక్తులు స్నానాలు చేయడానికి వాగు ఉంది. లబ్బర్తి నుండి అడ్డతీగల మండలకేంద్రానికి వెళ్లే రహదారిలో ఈ రామలింగేశ్వర స్వామి ఆలయం సుమారు 50 సం క్రితం నుండి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఆలయం ప్రక్కనే వినాయకుడు ఆలయం కూడా ఉంది. లబ్బర్తి గ్రామానికి చెందిన గిరిజన అర్చకులు మిరియాల రాంబాబు నిత్యం పూజలను చేస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయం వద్ద తెల్లవారుజామునుండే పూజలు జరుగుతాయి. పూజలు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేస్తారు. లబ్బర్తి, లాగరాయి, గడుఓకుర్తి పంచాయితీల్లో గల గ్రామాలకు చెందిన వారు రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని పూజలను చేస్తారు. ఏలేశ్వరం నుండి కాకరపాడు బస్సు సర్వీసులు ప్రతీ రోజూ రెండుసార్లు ఉన్నాయి. లబ్బర్తి గ్రామం నుండి కేవలం. రెండు కిలోమీటర్లు దూరంలో ఈ ఆలయం ఉంది. వాతంగి పంచాయితీ ఓగిపాలెం గ్రామ సమీపంలో నాగులకొండ పర్వత ప్రాంతాన్ని చేరి గృహలో ఉన్న నాగేశ్వరి సమేత ఓంకారేశ్వరస్వామి ఆలయం ఉంది. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ పూజలు చేస్తారు. ఆలయం ప్రక్కనే వాగు ఉంది. వాతంగి, లోదొడ్డి పంచాయితీ ల భక్తులు స్వామిని దర్శించు కొని పూజలను చేస్తారు. గ్రామాలవారు ఐక్యంగా ఇక్కడ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను చేస్తారు. ఆలయానికి చేరుకోవడానికి రహదారి సౌకర్యం ఉంది. మండలంలో రాజవొమ్మంగి, కిర్రాబు, అమ్మిరేకుల, కింద్రకాలనీ, లబ్బర్తి, జడ్డంగి, గొబ్బిలమడుగు, వాతంగి, ఓగిపాలెం, కరుదేవపాలెం, కుంతిదేవి ఆలయాలు( బలిజిపాడు, వంచంగి పంచాయితీ) మహాశివరాత్రి పూజలకు సిద్ధమయ్యాయి.

## పోలవరం జిల్లా కేంద్రానికి ఉదయం బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి

### వైస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఈకా శ్రీనివాస్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంకు ప్రతీ రోజు రాజవొమ్మంగి నుండి ఉదయం అరుగంటలకు బస్సు సర్వీసు ను నడిపేలా గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ ను రాజవొమ్మంగి మండల వైస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఈ కా శ్రీనివాస్ కోరుతున్నారు. ప్రతీ రోజు రాత్రి అరుగంటలకు రంపచోడవరం నుండి గంగవరం, అడ్డతీగల మీదుగా రాజవొమ్మంగి చేరుకొని, మరుసటి రోజు ఉదయాన్నే బస్సు సర్వీసు కొనసాగించడం వల్ల జిల్లా కేంద్ర ఆఫీసులకు వెళ్లే వారికి ఉపయోగమని అన్నారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల, వై. రామవరం, గంగవరం, రాజమండ్రి వెళ్లే ప్రయాణికులు, ఉద్యోగులకు ఈ సర్వీసు ఉపయోగకరంగా ఉంటుందని ఈకా శ్రీనివాస్ ఆర్టీసీ డిపో మేనేజర్ ను విన్నవించుకొంటున్నారు.

## దేశ వ్యాప్త సమ్మెపై ప్రచార ప్రారంభం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఈ నెల 12తేదీన గురువారం జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ మంగళ వారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో సి.ఐ. టి. యు మండల కన్వీనర్ కలింకోట వెంకటలక్ష్మి ఆటో ప్రచార జాతాను జెండా ఊపి ప్రచారాన్ని ప్రారంబిం చారు. ఈసందర్బంగా సి. ఐ. టి. యు. మండల కో కన్వీనర్ తాటితూరి శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ కోడ్ ను రద్దు చేయాలని చేపట్టిన సమ్మె లో కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆటో ప్రచార జాతా రాజవొమ్మంగి, దూసరపాము, నెల్లిమెట్ల, లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల్లో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో కలింకోట వెంకటలక్ష్మి సిఐటియు మండల కో కన్వీనర్ తాటితూరి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ సిఐటియు నాయకులు రమణమ్మ, సత్యవతి, నూకరత్నం, భవాని, నూకరత్నం, లక్ష్మి ,భవన కార్మికసంఘం అప్పారావు, బుజ్జి, బాబూరావు పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు మరిడియ్య, దానియేలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు వైద్య పరీక్షలు : ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం డా. నాగార్జున నాలుగు పంచాయితీ లకు చెందిన 35 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు చేశారు. హెచ్. బి, శిశువు కదలికలు, షుగరుతో బాటు తొమ్మిది రకాల వైద్య పరీక్షలను చేయడం జరిగింది. అనంతరం అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈసందర్బంగా హెచ్.విలు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణలు మాట్లాడుతూ ఆకుకూరలుతో ఆహారం తీసుకోవాలన్నారు. ఐరన్ మాత్రలు వేసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే గ్రామస్థాయిలో ప్రాదమిక వైద్యసేవలు పొందాలన్నారు. అప్పటికీ తగ్గకపోతే పి. హెచ్. సి కి రావాలన్నారు. ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటూ ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, యం. పి. హెచ్. ఐ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. విలు ఎన్. లక్ష్మీ, బి. వెంకటరమణ, యం. ఎల్. హెచ్. పీలు, ఏ. ఎన్. యం లు మురళీ, సుజాత, బి. లక్ష్మీ, యం. కుమారి, గంగాభవాని, యం. కొండమ్మ, యం. కన్నయ్యమ్మ, అంగన్వాడీ వర్కర్స్ కాంతమ్మ, కె. రమాదేవి, ఎస్. వర లక్ష్మీ, యం. రాణి, ఆర్. మార్తమ్మ, పి. నాగమణి, ఆశవర్కర్స్, వంచంగి, చికిలింత, లోదొడ్డి, వాతంగి గ్రామాలకు చెందిన గర్భిణీలు 35 మంది పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరంపై దాడి -ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

నక్కపల్లి/ ఎస్ రాయవరం

మండలంలోని పి.కె.గ్రామం శివారులో అనధికారికంగా కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు, మంగళవారంఎస్.ఐ. రమేష్ మరియు సిబ్బంది ఆకస్మిక దాడి నిర్వహించారు. కోడి పందాలు ఆడుతున్న 06 గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పందెంలో ఉన్న 03 కోళ్లు.పందెం సొమ్ము రూ. 2,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. రమేష్ గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, కోడి పందాల వంటి సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం చేయడానికి టిఏసిలో తీర్మానం చేయాలి

### - ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్



పాడేరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయడానికి జరగనున్న 114 వ టిఎసి సమావేశపు ఎజెండాలో చేర్చి తీర్మానం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు గడుస్తున్నా చంద్రబాబు మాటిచ్చి మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయడానికి ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, చట్టం చేయడంలో తాత్సారం చేసినకొద్ది ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డిఎస్సిలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసులకు దక్కవలసిన సుమారు 5 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కోల్పోయమని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన రాబోయే డిఎస్సిలో మరోమారు అన్యాయం జరగనుందని అన్నారు. ఆలా జరగకుండా ఉండాలంటే చట్టం చేయడానికి రేపటి టిఏసి సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి ఏ సి) ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మినీ రాజ్యాంగమని, అందులో సభ్యులుగా ఉన్న ఎమ్మెల్యేలు, మిగతా సభ్యులపై గురుతరమైన భాధ్యత ఉందన్నారు. అలాగే 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం రద్దుకు సుప్రీంకోర్టులో దాఖలైన 1580/2023 కేసులలో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3 పై సుప్రీంకోర్టు కేసులో కేసు విజిపోవడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమైందని, 1/70 విషయంలో ఆలా జరగడానికి వీల్లేదని హెచ్చరించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాకు, ఏలూరు జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాన్ని కలిపి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయడానికి, పిఎసిలో తీర్మాణం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ చేపట్టిన ఆదివాసి సత్యాగ్రహ యాత్రలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి కి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఇదివరకే తెలియజేశామనీ రామారావు దొర తెలిపారు.

## 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు



గూడెం కొత్త వీధి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటేషన్ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని యూనియన్ మండల అధ్యక్షులు కింతర్ల కుమారి తెలిపారు. ఈ మేరకు గూడెం కొత్త వీధి మండలం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు పథకాలను ప్రైవేటీకరణకు అప్పగించరాదని స్పష్టం చేశారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులను వెంటనే నిలిపివేయాలని కోరారు.కేంద్ర బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి తగినంత నిధులు కేటాయించాలని, శానిటేషన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు కనీసం ప్రమాద బీమా సౌకర్యం లేకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ వెంటనే ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుకురు గోపాల్, జె. శ్రీదేవి, చిలకమ్మ, సురిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడవి రాజుల పండుగ మహోత్సవం...





గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

ఆపదలో ఆదుకునే అడవి రాజుల. పండగను గిరిజన గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా గిరిజనులు గ్రామాల సమీపంలోని అడవుల్లో అడవి రాజులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందరూ కలిసి అక్కడే ఆహారం ఏర్పాటు చేసుకొని కలిసి భోజనం చేస్తారు. పరిసర గ్రామాల గిరిజనులను కూడా ఆహ్వానించి వారికి ఆతిథ్యం అందిస్తారు. ఈ పండగలో సాంస్కృతిక, దింసా నృత్యాలు ఆటపాటలతో గిరిజనులు సందడిగా గడుపుతారు. ఇలా మంగళవారం జీకేవీధి మండలంలోని జీకేవీధిలో పాండవులు కొలువున్నచోట రాజుల బావ పండగ నిర్వహించారు. ఈ పండుగకు జీకే విధి తహసిల్దార్ అన్నాజీరావు, ఎంపిడివో రమణ బాబు, సిఐ సుధాకర్, జీసీసీ బ్రాంచ్ మేనేజర్ రాజబాబు హాజరయ్యారు. స్థానిక గిరిజనులు వారికి ఆతిథ్యం అందించారు. అనంతరం దింసా నృత్యాలతో సందడిగా గడిపారు. ఈ గ్రామంతో పాటు పూజారిపాకలు, కాఫీబోర్డు, సాగులు, బూసులు గ్రామాల్లోనూ అడవి రాజుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ పండగలతో మండలంలో అధ్యతిక శోభ సంతరించుకుంది.

## నాబార్డ్ -రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

కొయ్యూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని బంగారు పేట గ్రామ పంచా యతీ, రాజుపేట, బట్ట పనుకులు గ్రామంలో నాబార్డ్ మాతోట ప్రాజెక్ట్--3 కింద రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం మండల పశు వైద్య అధికారి డా. రాజేష్ ఆధ్వర్యంలో, పశు వైద్య సిబ్బంది, సహాయక సిబ్బంది సహకారంతో నిర్వహిం చబడింది. గ్రామానికి చెందిన ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మరియు కోళ్లు కు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు మరియు వ్యాక్సిన్లు ఉచితంగా అందజేశారు ప్రత్యేకంగా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా వచ్చే వ్యాధుల నివారణపై దృష్టి సారించి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. పశువుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ పరిశుభ్రతపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ పశు వైద్య శిబిరం వలన గ్రామంలోని జంతు సంపద ఆరోగ్యం మెరుగుపడి, రైతుల ఆర్థిక భద్రత మరియు ఆదాయం పెరుగుతుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొంటూ నాబార్డ్ మరియు రామ్ కీ ఫౌండేషన్ వారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పశు వైద్యులు, పారా వెటర్నరీ సిబ్బంది, సహాయక సిబ్బంది ముఖ్యమైన పాత్ర పోషించి, పూర్తి సహకారం అందించారు.

## ఆటో బోల్తా- గాయాల పాలైన 9మంది వలస కూలీలు



కొయ్యూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని మారుమూల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడి తొమ్మిది మంది వలస కూలీలు గాయాల పాలయ్యారు. ప్రాథమిక సమాచారం మేరకు కడప ప్రాంతానికి చెందిన కూలీలు పల్లపు వెంకటేశ్వర్లు, పలపాతురి వెంకటరమణ,. రేపాని రామయ్య, రేపాని శంకర్రావు, దేరంగుల రమణ, దేరంగుల వినయ్, రేపాని ఆంజనేయులు. బురుసు జయరాం, అంతిరెడ్డి శ్రీను మండలంలోని బుదరాళ్ళ పంచాయతీ ముక్కుడుపల్లి సమీపంలో రాతికట్టు పనికి వెళ్లి, మంగళవారం సాయంత్రం తిరిగి ఆటోపై వస్తుండగా బలబద్రం దగ్గర శుద్ధ గొప్పు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో, కూలీలంతా గాయపడ్డారు. వీరు రాజేంద్రపాలెం పిహెచ్సి కి అంబులెన్స్ పై తరలించి, ప్రాథమిక చికిత్స అందించి, ఆరుగురిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మహాశివరాత్రి పర్వదినాన అత్యంత వైభవంగా వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### ఎండోమెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏర్పాట్లు - చోళ రాజుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీన ఆలయంగా ప్రసిద్ధి- ఇక్కడ జరిగే తిరునాళ్లకు సుదూర ప్రాంతాల నుండి రానున్న భక్తులు



కూనవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

పవిత్ర గోదావరి తీరాన చోళ రాజుల కాలంలో నిర్మిం చిన వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం పోలవరం జిల్లా కూనవరం మండ లంలో కుమార స్వామి గూడెం గ్రామ సమీపాన గుట్ట పై నుంది.ఈ ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది.ఇక్కడ జరిగే తిరునాళ్లకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడం ఆనవాయితీగా వస్తుంది.శివరాత్రి 3 రోజుల పాటు ఈ ఆలయంలో పూజలు నిర్వహిస్తారు.మహా శివరాత్రి పర్వదినాన ఉదయం నుండే ఆలయానికి భక్తులు పోటెత్తుతారు.మండలంలోని భక్తులు కాక, ఇతర మండలాల నుండి, పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం ఆనవాయితీగా వస్తుంది.భక్తులు శివరాత్రి పార్వదినాన రాత్రి మొత్తం జాగారం చేసి ఇక్కడ జరిగే తిరునాళ్లను తిలకించి అర్ధరాత్రి అంటే తెల్లవారుజామున 3 గంటలకు జరిగే వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకిస్తారు. శివరాత్రి తిరునాళ్లకు ఇప్పటికే ఎండోమెంట్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఆలయాన్ని రంగులతో అలంకరించడంతో పాటు దుకాణాల కోసం పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణలు తదితర ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నట్లు ఎండోమెంట్ ఈఓ లక్ష్మి కుమార్, జూనియర్ అసిస్టెంట్ సాయిబాబా వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇక్కడ జరిగే తిరునాళ్లకు పోలీసులు శివరాత్రి రోజు ఉదయం నుండే స్వామివారి కళ్యాణం జరిగే తెల్లవార్లు విస్తృత బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

### ఆలయ విశిష్టత..

శివరాత్రి పర్వదినాన మూడు రోజులపాటు మాత్రమే ఈ ఆలయంలో దీప నైవేద్యాలతో పాటు వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. మిగిలిన రోజులలో పూజలు ఉండవు. ఈ ఆలయం సమీపంలోనే ధ్వని బండ ఉంది. మండు వేసవిలో సైతం నీరు ఉంటుందని ఇక్కడ చెబుతుంటారు. ఈ ధ్వని బండ వద్ద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రశాంతతకు వచ్చి కూర్చుంటారని భక్తుల విశ్వాసం. ఈ ఆలయానికి ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీనిపై వచ్చే కౌలు డబ్బు మరియు హుండీలో భక్తులు వేసే విరాళాలు, తిరునాళ్ల దుకాణాల వారు ఇచ్చే డబ్బు కార్యక్రమాలకు నిర్వహిస్తారు. ఈ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని భక్తులు కోరుతున్నారు.

### రెండేళ్లుగా ఆలయ కమిటీ లేదు..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైన ఈ రెండు సంవత్సరాలు ఆలయ కమిటీని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. గతంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు ఉత్సవ ఏర్పాట్లు నిర్వహించేవారు. గత ఏడాది నుండి ఆలయ కమిటీ లేకపోవడంతో ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి.

### కూనవరంలో..

శబరి, గోదావరి సంగమం సమీపాన ఉన్న శివాలయంలో శివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణం జరుగుతుంది. ఈ ఆలయంలో కూడా భక్తులు విశేషంగా హాజరై కళ్యాణాన్ని తిలకిస్తారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెకు ఏపిఎన్జీవో ఉద్యోగుల సంఘీబావం

అనకాపల్లి,ఫిబ్రవరి10: ( ప్రభాత వార్త)

భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12, 2026న నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సంఘీభావం ప్రకటించింది. ఈ నేపథ్యంలో, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫిబ్రవరి 9, 2026న నిర్వహించిన వర్చువల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సమగ్ర చర్చ అనంతరం, సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, కార్మిక--ఉద్యోగుల సముచిత హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ జాతీయ పోరాటానికి సంఘీభావం తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించబడింది. ఈ మేరకు ఫిబ్రవరి 12న మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట భోజన విరామ సమయ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ వెల్లడించింది. తాలూకా మరియు డివిజనల్ స్థాయి కార్యవర్గాలు కూడా స్థానికంగా జరుగుతున్న కార్యక్రమాలకు సంఘం తరపున సంఘీభావం తెలియజేయాలని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పీలా రవి,ప్రధాన కార్యదర్శి జి శేషుకుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## కులమతాలు లేని సమాజమే మన దేశం సైన్స్ యూనివర్స్

దుంబ్రిగూడ: ఫిబ్రవరి: 10: (ప్రభాతవార్త)




కుల మతాలు లేని సమాజమే మనదేశమని సైన్స్ తోనే మానవ మనుగడ ముందుకు సాగుతుందని దీన్ని ప్రతి ఒక్కరు అలవార్చుకుని అవగాహన చేసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని, యూనివర్స్ చెప్పారు. ముఖ్యంగా విద్యావంతులైన యువతి యువకులు విశ్వ విజ్ఞాన గ్రంథం సైన్స్ నని ప్రజల్లో తీసుకెళ్లవలసిన అవశ్య కత ఉందని యూనివర్స్ సూచించారు. మన్య ప్రాంతంలోని పలు మండలాల్లో జై సైన్స్ అంటూ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.

## ఆనందోత్సాహాలతో వీడ్కోలు వేడుక...

గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం (ఫేర్వెల్) వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలతో, పాటలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మండల ఉన్నతాధికారులు మండలంలో గల వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.



## 65 మంది నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు



కురుపాం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త

ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు కోసం 65మంది వృద్ధులకు తరలించినట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ డా ప్రభాకరరెడ్డి ఆదేశాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో నేత్రాలయ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు రామక్రిష్ణ కార్యదర్శి జీరు శిరీష రెడ్డి సహకారం తో జిల్లాలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాలలో బాగంగా కురుపాం, గుమ్మ లక్ష్మీపురం,కొమరాడ, పార్వతీపురశీ మాండలాల పరిధిలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం లలో చేసిన నేత్ర వైద్య పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం)టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కు తరలించినట్ల తెలిపారు. 23 మందిని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ,42 మందిని విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా సూర్య కౌశిక్ తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను అడ్డంపెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు.

### అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు.. త్వరలో జిందాల్ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు.. సీఎం చేతుల మీదుగా శంఖుస్థాపన.. డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ..

శృంగవరపుకోట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త..



రైతులను అడ్డంపెట్టుకుని కొందరు బ్లాక్ మెయిల్ రాజకీయం చేస్తున్నారని విజయనగరం ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ తెలిపారు.మంగళవారం మండంలోని బొడ్డవర ప్రాంతంలో ఉన్న జిందాల్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ గొంప మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు,బిజెపి పార్టీ నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా విశాఖలో గూగుల్, ఆర్సీఎస్,అదాని తదితర సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇందుకు సంబంధించి శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.అదేవిధంగా బొడ్డవర ప్రాంతంలో గత 18ఏళ్ల క్రితం జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు రైతులు భూములిచ్చారని కొన్ని అనివార్య కారణాల వలన అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు జరగలేదన్నారు. అయితే జిందాల్ భూముల్లో కూటమి ప్రభుత్వం వేరోక ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంటే ఇటు ప్రతీ పక్షాల పార్టీలు అలాగే ఏపార్టీకి సంభందంలేని కొందరు వ్యక్తులు రైతులను అడ్డంపెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు దిగజారుతున్నారని పరిశ్రమలు ఏర్పాటుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనో ఆయన ఆరోపించారు.నిజమైన భూములు కోల్పోయిన రైతులకు ఎటువంటి పరిహారం అందకపోతే నేరుగా ఎమ్మెల్యే లలితకుమారి,ఎంపీ భరత్,లేదా నన్ను సంప్రదిస్తే వారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,పలు గ్రామాల గిరిజన రైతులు పాల్గొన్నారు.

## గరివిడిలో మెగా సంగీత స్వర విభావరి నేడు

గరివిడి ఫిబ్రవరి,10 ప్రభాతవార్త



స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి ని పురస్కరించుకుని గరివిడి సహాయ్ స్వచ్ఛంద సంస్థ ,సంగీత స్వర మాధురి సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల, ఎస్ పి బాల సుబ్రహ్మణ్యం ల పేరిట నాడు,నేడు మెగా మ్యూజికల్ నైట్ కార్యక్రమం స్థానిక సీతారామ కళ్యాణ మండపం లో బుధవారం నిర్వహిస్తున్నట్లు సహాయ్ సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు తెలిపారు. 30 మంది గాయకులు పాల్గొనే సంగీత విభావరి కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాభిమానాన్ని చాటుకోవాలని వారు కోరారు.

## మంత్రి లోకేష్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు: వినతి పత్రం అందజేసిన మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భోగాపురం, ముంజేరు గ్రామాల రైతులు భూముల సమస్యలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు, రైతుల తరపున తక్షణ పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన లిఖితపూర్వక వినతి పత్రాన్ని మంత్రి లోకేష్ కు అందజేశారు. రైతుల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో స్పందించే మంత్రి నారా లోకేష్, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బంగార్రాజు ఇక్కడి విలేకరులకు తెలిపారు.

## 19 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

బలిజిపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం బలిజిపేట మండలంలో 24 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 24 గ్రామపంచాయతీలో 21.56 కోట్ల రూపాయలు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరిగింది. ప్రజా వేదిక లో పెదపెంకి గ్రామపంచాయతీకి సంబంధించిన. 23 మంది హౌసింగ్ లబ్ధిదారులు యొక్క మొత్తం 2.18 లక్షల మరియు ఫారం పాండ్స్ 11 మంది రైతులు , ఒకరి పొలం బదులు వేరే ఒక పొలంలో తపడం జరిగింది. గ్రామపంచాయతీపై విజిలెన్స్ వారిని ఎంక్వయిరీ వేయడం జరిగింది .చాలా గ్రామ పంచాయతీల్లో గట్టుపై ఉన్న తుప్పలు తొలగింపు మరియు బెంచింగ్ యొక్క ఫోటోలు తనిఖీ సమయం నందు చూపించలేదని తెలియజేశారు. ఒకరికి బదులు ఒకరు పనికి వచ్చినవి, కొన్ని మస్తర్లో ఈయన ముద్ర గాని సంతకాలు గాని లేకుండా చెల్లింపులు చేశారని అట్టి మొత్తం 63 వేల రూపాయలు. మేట్ లు హాజరు సక్రంగా యాప్ నందు నమోదు చేయకపోవడం వలన వాటిని క్షేత్ర సహాయకులు చూసుకోవడం వల్ల ఈ తప్పిదం జరిగిందని, ఇకమీదట చేసిన ఎడల తగు చర్యలు తీసుకోబడును ని. రామచంద్రారావుస్రాణ ఎప్పుఖి ప్రొసీడింగ్ ఆఫీసర్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీహరి రావు, గౌరీ శంకర్రావు, ఆర్ శ్రీవాణి ఎంపీడీవో, పున్నమినాయుడు, వెంకటరమణ విజిలెన్స్ ఆఫీసర్. తిరుపతి రావు అంబుడ్స్మన్, మండలంలో గల వివిధ గ్రామపంచాయతీలు నుంచి వచ్చిన గౌరవ సర్పంచులు ఎంపీటీసీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ,మేట్ ఉపాధి హామీ సిబ్బంది మరియు సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.



## అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వ విప్ సన్నాహాలు

కురుపాం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త.

శాసనసభ సమావేశాలకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వవిప్ తోయక జగదీశ్వరి సన్నహాలు చేశారు.అమరావతిలో మంగళవారం ప్రభుత్వ విప్ కార్యాలయంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల నేపథ్యంలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అసెంబ్లీ సమావేశాల కోసం అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.శాసనసభలో నియోజకవర్గ సమస్యలు, ప్రజల అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సమర్థవంతంగా ప్రస్తావించేందుకు ముందస్తు సిద్ధత అవసరమని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గారు సూచించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను అసెంబ్లీ వేదికగా బలంగా ప్రస్తావించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వ విప్ కార్యాలయ సిబ్బంది, విప్ స్టాఫ్ పాల్గొని అవసరమైన సమాచారం, నివేదికలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు.

## పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని వైసిపి అపవిత్రం చేసింది

### జనసేన నేత, డీసీఎంఎస్ మాజీ చైర్పర్సన్ డాక్టర్ భావన, విక్రమ్

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతి లడ్డు ప్రసాదాన్ని గత వైసిపి ప్రభుత్వం అపవిత్రం చేసిందని జనసేన పార్టీ నాయకురాలు డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్పర్సన్ డా.అవనాపు భావన, అవనాపు విక్రమ్ విమర్శించారు. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వినియోగాన్ని నిరసిస్తూ డాక్టర్ భావన, విక్రం ఆధ్వర్యంలో విజయనగరం నుంచి నిర్వహించిన బైక్ ర్యాలీ రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి చేరింది. అనంతరం సీతారాములకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దైవపచారానికి పాల్పడిన వారికి తగిన శిక్ష విధించాలంటూ స్వామివారికి సన్నిదిలో నూటఒక్క కొబ్బరికాయాలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. రసాయనాలతో కూడిన నెయ్యి లడ్డూప్రసాదం తయారీలో వినియోగించడం మహా అపరాదమని అన్నారు. భక్తుల మనోభావాలు, ప్రజా ఆరోగ్యం పట్టించుకోకుండా వ్యవహరించిన గత వైసిపి పాలకులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.సనాతన ధర్మాన్ని కాపాడు కోవడం ప్రతీ హిందువు బాధ్యత అని అన్నారు. లడ్డూ తయారీ లో కల్తీ నెయ్యి వినియోగించారన్న సిట్ ఇచ్చిన నివేదికను వైకాపా నేతలు గుర్తించాలని అవనాపు విక్రమ్, భావన సూచించారు. తిరుమల పవిత్రను, హిందు వుల మనోభావాలను దెబ్బతీసేందుకే లడ్డూప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారని ఆరోపించారు. హిందూ ధర్మంపై దాడి జరిగితే ఉపేక్షించేది లేదని ధర్మ రక్షణకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. వేంకటేశ్వరస్వామి వారి పట్ల తీవ్ర అపచారానికి పాల్పడిన వైసిపి నేతలు మోకాలుపై కూర్చుని స్వామి వారిని క్షమాపణలు కోరాలని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా హిందూ బందువులంతా ముక్త కంఠంతో ధర్మంపై జరుగుతున్న దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. దైవం పట్ల పగతో వ్యవహరిస్తున్న వైకాపా నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ధర్మాన్ని తప్పి, పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిందని, ఇందుకు బాధ్యులైన ప్రతీ ఒక్కరిపై చర్యలు తప్పవని, భగవంతునితో ఆటలాడిన వారికి శిక్ష తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసైనికులు, జనసేన నాయకులు భారీ సంఖ్యంలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్



గరివిడి ఫిబ్రవరి,10 ప్రభాత వార్త

పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి సమీక్షించారు. గరివిడి ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు .పదవ తరగతి విద్యార్థులు ఏవిధంగా విద్యాబ్యాసం చేస్తున్నారో హెచ్ ఎంని అడిగి తెలుసుకున్నారు. టెన్త్ విద్యార్థుల వంద రోజుల ప్రణాళికలో ఏవిధంగా విద్యా ప్రగతి సాధించిందో నని ఆయన సమీక్ష నిర్వహించారు .టెన్త్ ప్రీ ఫైనల్ హిందీ పరీక్ష రాసిన విద్యార్థుల తో మాట్లాడారు.ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులకు బోధన చేయాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు.హెచ్ఎం నిర్మల,ఎంఈఓ పి.రామారావు, ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్ తదితరులు కి టెన్త్ ఫలితాలు పై పలు సూచనలు చేశారు. అంతక ముందు గరివిడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రామ సుందర్ రెడ్డి రికార్డులను పరిశీలించారు. భూములు రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. అటువంటి అవకతవకలు లేకుండా సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యక్రమంలో గరివిడి తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపీడీవో ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఎం ఈ ఓ పి.రామారావు విద్యా,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తాను - కె.మోహన్ రావు డిప్యూటీ డిఇవో

రామభద్రపురం,ఫిబ్రవరి,10 ప్రభాత వార్త



రామభద్రపురం మండలం కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డిఇవో ఆకస్మికంగా తనిఖీ చేసారు ఈయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు కిచక పనులు పై సంబంధిత బాల బాలికలను, విద్య కమిటీ చైర్మన్ అప్పారావు ను ఈ విషయాశీ పై అడుగగా ఉపాధ్యాయుడు బ్యాడ్ టచ్ అనే పనిని చేయలేదు అని అన్నారు ప్రధానోపాధ్యాయుడు డిప్యూటీ డి ఇ వో కీ వివరణ చెప్తూ నేను గాని ఉపాధ్యాయులు గాని అవంచానియా విషయములు జరగకుండా చేస్తున్నాము అని అన్నరు ఈ ప్రచురణ పాఠశాలకు చెడు పేరు రావాలి అని విద్యార్థుల తల్లి తండ్రులు కు వారి మనోభావాలు దెబ్బతియాలి అని చేస్తున్న ప్రచురణ ఇందుకై ఎటువంటి ఆధారం లేని అభియోగం లను ప్రచురించిన వారు మానుకోవాలి అని అన్నారు ఈ సదరు విషయాన్ని ప్రచురించుటకు మిగతా వారికి ప్రచురించుట కనిపించలేదా అని అన్నారు డిప్యూటీ డి ఇ వో మాట్లాడుతూ పాఠశాల రికార్డు తనిఖీ చేసి అన్ని క్రమముగా ఉన్నాయి అని అన్నారు పాదోతరగతి పిల్లలు బ్రిడ్జ్ కోర్స్ శిక్షణ ను అందరు పొందెటట్లు చూసి నూరు శాతం ఉత్తీర్ణత కనపరచాలి అని ఉపాధ్యయులకు సూచనలు ఇచ్చిరి మొదటి ప్రస్తావన ఇచ్చిన విషయాలు తెలియపరిచాం అన్నారు.

## ముఖ్యమంత్రిగారు మా సమస్యలు పరిష్కరించండి..

### ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్..

చీపురుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి గారు మా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలంటూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు చీపురుపల్లి పట్టణంలోని బస్ స్టాండ్ స్కూల్ ప్రాంతంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మీసాల అప్పలనాయుడు సారాద్యంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి కి లేఖలు రాసిన కార్యక్రమాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ 11వ పిఆర్ సిలో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి మీ హయాంలో న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశించారు. కాని, 01.07.2023 నుండి అమలు కావలసిన పిఆర్సి కమీషన్ ను ఇంతవరకు నియమించ లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన బకాయిలు పేరుకుపోతున్నాయి. దీని కారణంగా ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. అని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్సీ కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా29% ఐ ఆర్ ను . వెంటనే ప్రకటించాలి అని కోరారు పెండింగ్ డిఏలను విడుదల చేయాలి అని మొరపెట్టుకున్నారు. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూటామ్యాప్ ప్రకటించాలి అని సూచించారు. సిపిఎస్ రద్దు చేసి మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని కోరారు.రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే ఆరోపణ నిరూపించుకుంటే పరువు నష్ట ధావ : బీజేపీ నేత సురగాల ఉమామహేశ్వరరావు

పార్వతీపురం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:



తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే బొనేల విజయ్‌చంద్ర ఆరోపణలు నిరూపించుకుంటే పరువు నష్ట ధావ వేస్తానని బీజేపీ నేత సురగాల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను సవాల్ చేశారు. తనపై కేసులు ఉన్నాయని, ఊరు నుంచి బహిష్కరణకు గురయ్యానని ఎమ్మెల్యే చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని, అయితే వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించుకుంటే న్యాయపరంగా నోటీసులు పంపించి పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఎమ్మెల్యే తీరుపై ఇప్పటికే టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న భూ కబ్జాలపై ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని సురగాల విమర్శించారు. ఎమ్మెల్యే అయిన రెండేళ్లలోనే సుమారు మూడు కోట్ల విలువైన ఆస్తులు ఎలా కొనుగోలు చేశారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపి, భయానక వాతావరణం సృష్టించడం తగదని హితవు పలికారు. తన ప్రాణాలకు ఎమ్మెల్యే అతని అనుచరుల నుండి ముప్పు పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో తనకు ఏ చిన్న హాని జరిగినా దానికి ఎమ్మెల్యే విజయ్‌చంద్రే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

## వైసీపీవారు నీచమైన రాజకీయాలు మానుకోవాలి

రామభద్రపురం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు నీచమైన రాజకీయాలు మానుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని ఇట్లామామిడిపల్లి గ్రామంలో శని వారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పుడు వారిలో మార్పుగానీ, పశ్చాతాపంగానీ లేదన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో అడ్డంగా బుక్కయినప్పటికీ వితండవాదం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువుల వ ఎనోభావాలను తీవ్రంగా గాయపరిచిన వైసీపీవారు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. ఇటువంటి ప్రభు త్వానికి ప్రజలంతా మద్దతు తెలిపారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు లెంక చిట్టిరాజు, బెల్లాన నర్సింగ్, పువ్వల మహేష్ పాల్గొన్నారు.

## పెదపెంకి లో బోద వ్యాధి నివారణ మాత్రలు మింగించిన మన్యం జిల్లా వైద్యాధికారి భాస్కరరావు

బలిజిపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



బలిజిపేట మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వివిధ స్కూల్ లు సచివాలయం ల లో కాలేజీ ల్లో సామూహిక బోధ వ్యాధి నివారణకు డి. ఇ. సి. మాత్రలు మంగళవారం నాడు మింగించడం జరిగింది. పెదపెంకి గ్రామం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ. భాస్కర్ రావు ఆధ్వర్యంలో బోధ వ్యాధి మాత్రలు భోజనం చేసిన తరువాత సచివాలయం లో మింగించడం జరిగింది. 2-5 సంవత్సరం లో పు 1డి ఇ సి మాత్ర 1 ఆల్బండాజోలు మాత్ర 6-14 సంవత్సరం ల లోపు 2 డి ఇ సి 1 ఆల్బండా జోలు 15 సంవత్సరం సంవత్సరం లు దాటినా వాళ్లకు 3 డి ఇ సి మాత్రలు 1ఆల్బండాజోలు మాత్రలు వేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసర్ వై. మణి జిల్లా ఏపీడమియా లజిస్ట్ డాక్టర్ సూర్య కౌశిక్ ఎంపీడీఓ వాణిశ్రీ ప్రెసిడెంట్ చీ. పాపారావు సెక్రటరీ సాయికృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు అన్ని బూత్ లోపెదపెంకి లో 273 మందికి మాత్రలు మింగించడం జరిగింది.

## నిర్ణీత గడువులోగా ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చెయ్యండి ..జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త ప్రతినిధి )



జిల్లాలోని ప్రాజెక్టులకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తారకరామ తీర్థసాగర్, తోటపల్లి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, మూడో రైల్వే లైన్, కొత్తవలస- విజయనగరం నాలుగో రైల్వేలైన్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తదితర ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని వారంలో చేయవలసిన పను లకు లక్ష్యాలు నిర్దేశించారు. ప్రతీ ప్రాజెక్టుకు భూ సేకరణ దశలను పూర్తి చేయడానికి నిర్ణీత గడువు విధించారు. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ రహదారి, ఎస్టీపీలు, ఎంఎస్ఎంఈ పార్కులకు భూ సేకరణ, మా మహామాయ పరిశ్రమ విస్తరణ తదితర అంశాలపైనా ఆరా తీశారు. వీటన్నిటికీ భూ సేకరణ త్వరగా పూర్తి చేసి, సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ పూర్తయిన వాటికి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. డిఆర్ఓ ఇ.మురళి, ఆర్డిఓ డి.కీర్తి, ఎస్డిసిలు కళావతి, ప్రమీలాగాంధీ, ఆర్ అండ్ బి ఈ ఈ, ఇరిగేషన్, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎల్ఏ యూనిట్ల డిటిలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

దత్తిరాజేరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న పేదవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండల రావు అన్నారు మంగళవారం విజయనగరం మంత్రిగారి నివాసం వద్ద సీఎం సహాయ నిధి చెక్కులను పార్టీ అధ్యక్షులు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు పాచలవలస గ్రామానికి చెందిన పెంకి శ్రీరామ లక్ష్మణకు 81వేల.101రూపాయి చెక్కును అందజేశారు దత్తి గ్రామానికి చెందిన మీసాల సింహాచలంకు 26, 477 రూపాయలు ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు నడుపూరు లక్ష్మికి 23,400 కోరాడ పార్థసారథి 67,519 రూపాయలు భూపాలరాజపురం గ్రామానికి చెందిన మహాదేవ గోపాల్ లక్ష 75 వేల రూపాయలు రూపాయలు వి కృష్ణాపురం గ్రామానికి చెందిన నగుళ్ళ మోహన్రావు 30, 541 రూపాయలు చెక్కులను అందజేశారు మాకు సాయం చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర మంత్రి అయినా కొండపల్లి శ్రీనివాస్‌కి మా ప్రత్యేక ధన్యవాదాలు బాధితులు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ యూనిట్ ఇంచార్జ రవి టిడిపి నాయకులు నారాయణరావు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభకు సన్మానం



బొబ్బిలి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి న బొబ్బిలి ఇరిగేషన్ సర్కిల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం కామేశ్వరరావు కు ఘనంగా సన్మానించారు. కామేశ్వరరావు ఇటీవల 30 నుంచి ఒకటో తారీకు వరకు నేపాల్ దేశంలో 55 సంవత్సరాల 200 మీటర్లు హాట్ ఫుట్ లో వివిధ దేశాలతో పోటీపడి బంగారు పతకం గెలుచుకున్నారని ఆ సంస్థ ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్ అప్పారావు సర్కిల్ కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. శ్రీలంక మలేషియా భూటాన్ తదితర దేశాల క్రీడాకారులతో 55 సంవత్సరాల విభాగములో బంగారు పతకాలు సాధించడం మా సంస్థకు ఎంతో దేశంలో పేరు ప్రేక్షకులు తెచ్చారని ఆయన కొనియాడారు. ఏషియన్ అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం విశేషమని అన్నారు సిబ్బంది అంతా పండుగ వాతావరణం లో ఆయనకు ఘన సన్మానం చేశారు.

## ఆపన్న హస్తం: కేతిరెడ్డి రాఘవకుమార్ మాస్టారు



పార్వతీపురం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:

మండలం డోకిశీల పంచాయితీ కొత్తవలస గిరిజన గ్రామంలో కొర్రా త్రినాధ అనే వ్యక్తి మనోవేదతో ఆరోగ్యం క్షీణించి మంచం పట్టిన విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి సీనియర్ నేత కేతిరెడ్డి రాఘవ కుమార్ మాస్టారు ఆపన్న హస్తాన్ని అందించారు. అనారోగ్యంతో మంచం పట్టిన విషయం తెలుసుకున్న మాస్టారు ఆ గ్రామానికి స్వయంగా వెళ్లి ఆ వృద్ధ దంపతులను పరామర్శించారు. వారికి వస్తున్న వృద్ధాప్య పెన్షన్ కూడా ఆగిపోయిన విషయాన్ని తెలుసుకొని వారికి తన వంతు సహాయంగా బియ్యం 30 కేజీలు, దుప్పట్లు రెండు చీరలు, రెండు పంచి కొంత ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సంబంధించిన అధికారులుకు ఈ విషయాన్ని తెలియజేసి పెన్షన్ వచ్చేవరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వృద్ధ దంపతులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయం ప్రభుత్వం స్పందించి పెన్షన్ మంజూరు చేయాలని వైఎస్ఆర్సిపి తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

## కూటమి ప్రభుత్వం మాయ మాటలు నమ్మవద్దు : మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం (ప్రభాతవార్త)



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటుకై మంగళవారం నాడు భోగాపురం మండలంలో నందిగాం, ఉప్పాడ పేట, రావాడ గ్రామాలలో భోగాపురం మండల వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటుకు నెల్లిమర్ల మాజీ శాసనసభ్యులు బొడ్డుకొండ అప్పలనాయుడు సమక్షంలో గ్రామాలలో సమావేశాన్ని ఏర్పాటు చేసి దశ నిర్దేశం చేశారు. గ్రామ కమిటీలో ఉన్న సభ్యులే రానన్న రోజులలో మన పార్టీ యొక్క కార్యక్రమంలో వాళ్ల ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు. రాబోయే కాలంలో వైయస్ జగన్ని ముఖ్యమంత్రి చేయడమే మన ఉద్దేశమని అందరము కలిసి శ్రమించి జగన్ని ముఖ్యమంత్రి నీ చేయడమే మన ధ్యేయమని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో తప్పులు ఉండకూడదు..జాయింట్ కలెక్టర్ మాధవన్



శృంగవరపుకోట,ఫిబ్రవరి10, ప్రభాతవార్త

రైతులకు పంపిణీ చేసిన పట్టాదారు పుస్తకాలలో తప్పులు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ తెలిపారు. మంగళవారం మండలంలోని పెధఖండేపల్లి, ఆలుగుబిల్లి, చీడిపాలెం, జడ్.ముకుందపురం గ్రామాల్లో జేసీ పర్యటించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై ముందస్తుగా పరిశీలన చేశారు. అనంతరం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో జేసీ మాట్లాడుతూ భూసంబంధిత సమస్యలు పరిష్కారంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.మ్యూటేషన్ల విషయంలో జాగ్రత్త వహించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.మార్చి9వ తేదీన పెధఖండేపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలపై ఇంటింటికి వెళ్లి తెలుసుకుంటున్న టిడిపి అధ్యక్షులు యుగంధర్

పాచిపెంట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పాచిపెంట మండలంలో కేరంగి పంచాయతీ పరిధిలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గూడపు యుంగధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుండి అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 125వ బూత్ పరిశీలన కార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా, అలాగే వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయా అనే విషయాలను ప్రజలను నేరుగా అడిగి వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారానికి వివరాలను మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్ళు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల ప్రధాన కార్యదర్శి ఎం. బలరాం మిర్తివలస సర్పంచ్ కె. పోలినాయుడు, మండల ఉపాధ్యక్షులు కోరి పిల్లి సురేష్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ పి. నర్సింగ్ రావు డి. ఆనంద కుమార్ , కేరంగి పంచాయతీ సెబీ సింహాద్రి బి. సింహాద్రి బి. సన్యాసి మాజీ సర్పంచ్ బి. చిన్నయ్య పాంచాలి 138 బూత్ కన్వీనర్ కే నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ల వార్డెన్లతో వీడియో కాన్ఫరెన్స్ : మంత్రి సంధ్యారాణి

సాలూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



గురుకులాలు ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న వార్డెన్,హెచ్ఎంలతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంకా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని హాస్టల్స్ మౌలిక సదుపాయాలు కల్పించామని స్పష్టం చేశారు. అలాగే అన్ని హాస్టల్స్ లో ఆర్ఓ ప్లాంట్స్ సక్రమంగా పని చేస్తున్నాయా అని ఏమైనా అవసరమైతే తెలియజేయండని ఆరా తీసారు. అవసరమైన దగ్గర మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని అంతేకాకుండా విద్యార్థులతో ప్రతిరోజు యోగా తప్పనిసరిగా చేయించా లని, సాయంత్రం వారికి ఇష్టమైన ఆటలు ఒకగంట ఆడుకోనివ్వాలని విద్యార్థుల ఆరోగ్యం,భద్రత పరిశుభ్ర తకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని క్లారిటీ ఇచ్చారు. సంక్షేమ పాఠశాలల్లో దుప్పట్లు, ప్లేట్లు,పుస్తకాలు,మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు.ఐటిడిఏ పీఓ,ఏటీడబ్ల్యూఓ,డీడి తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India

రాజాం బ్రాంచ్
శ్రీకాకుళం రోడ్డు, రాజాం, విజయనగరం- 532127.
ఫోన్ : 08941-252511

### బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత/లు, వారి చట్టబద్ధమైన వారసులకు మరియు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఋణగ్రహీత/లు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును సకాలంలో తిరిగి చెల్లించలేదు. అనేక పర్యాయములు అడిగిననూ/నోటీసులు పంపినా చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ మీకు తెలియజేయునది ఏమనగా **తేది 26.02.2026, మధ్యాహ్నం 3.00 గం.ల** లోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్‌కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన **తేది. 26.02.2026, సా॥ 4.00 గం॥లకు** బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. వేలంలో పాల్గొనదల్చినవారు తప్పనిసరిగా బ్యాంకు నియమ నిబంధనలకు లోబడి బ్రాంచ్ మేనేజరు గార్కి షెడ్యూలు తేదీ/సమయంలోగా వారి KYC డాక్యుమెంట్లు మరియు ధరావత్తు రూ.5000/- సొమ్ము చెల్లించవలెను. వేలంలో హెచ్చు ధర పాడిన వారు 24 గంటలలోగా పూర్తి సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకొనవలెను లేనియెడల ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి ఉన్న వ్యక్తులు మాత్రమే వేలంలో పాల్గొనాలని మరియు మొత్తం బిడ్డింగ్ సమయంలో ఎవరైనా బిడ్డరు నామమాత్రంగా పాల్గొని, ఏ ఒక్క కోట్ చేయకపోతే, అటువంటి బిడ్డర్లు వారి ధరావత్తు సొమ్ము నుండి రూ.1000/- కోల్పోతారని, మిగిలిన మొత్తం మాత్రమే వాపసు చేయబడుతుంది. బ్యాంక్ యొక్క రిజర్వు ధర నుండి వేలం ప్రారంభమగును, బిడ్డర్లు వారి ఆఫర్ ధరను రూ.500/- ల గుణింపుతో హెచ్చించవలెను. వేలం నిలుపుదల చేయుటకు, పూర్తి/పాక్షికంగా రద్దు చేయుటకు గాని తేదీ/ప్రదేశం/సమయం మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

| ఖాతా సంఖ్య | ఋణగ్రహీత పేరు | స్థూల బరువు | బకాయి (రూ.లలో) | NPA తేది |
|---|---|---|---|---|
| 566677610043518 | జస్టిస్ ఆదినారాయణ మూర్తి | 57.8 గ్రా. | 88,493.72 + వడ్డీ, ఖర్చులు | 28.10.2025 |

తేది. 10.02.2026, ప్రదేశం : రాజాం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

## గరికిపాడు గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం



సంతకవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండలంలో గరికపాడు గ్రామంలో కాలనీలో అడ్డరోడ్లు నిర్మాణం మంగళవారం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు వావిలపల్లి చక్రపాణి కొల్ల అప్పలనాయుడు చొరవతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉండిపోయిన రోడ్లు నిర్మించడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిలో వాడిన నీరు రోడ్లపైకి వచ్చి నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ఆ మురికి గుంటలో దోమల చేరి జ్వరాలు వచ్చేవి. చక్రపాణి ముందుకు వచ్చి రోడ్లు, కాలువలు నిర్మించడం ద్వారా కాలనీవాసులు ఆనందించారు. ఆయనకు అభినందన తెలిపారు.

## జనవిజ్ఞాన వేదిక గోడపత్రిక ఆవిష్కరణ



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) : విద్యార్థులలో సృజనాత్మకతను, నైపుణ్యాభివృద్ధి, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుటకు గాను జనవిజ్ఞానవేదిక సంస్థ యురేఖా సైన్సు ఎక్స్ ఫో 2026 గోడపత్రికను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఇన్నోవేషన్ టెక్నాలజీ, పర్యావరణం, వ్యవసాయ రంగం, అపోహలు, శాస్త్రీయ వివరణ అనే అంశాలపై రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు సామ సంజీవరావు, ప్రధానోపాధ్యాయులు జి.రమాప్రభలు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక పిల్లలలో సైన్స్ పట్ల అభిలాష పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ యురేకా సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం వలన పిల్లలు మరింత చురుకుగా ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ ఆర్.నీలకంఠేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇరుకుగదిలో విద్యార్థులు భోజనాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) : స్థానిక కెజీబీవి పాఠశాలలో సుమారు 273 మంది విద్యార్థులు ఇకే చోట భోజనాలు పెట్టడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు మండల పరిషత్ పరిపాలన అధికారి నారాయణరావు దృష్టికి తీసుకు వచ్చారు. మంగళవారం భోజనాలు సమయంలో ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నన భోజనంను పరిశీలించి భోజనంతో గుడ్లు పెట్టడం ఆయన గమనించారు. అయితే కొంత మంది విద్యార్థులు భోజనంతో తీసుకోవడం లేదని వారికి ఏదైన ప్రత్యామ్నాయ కూరను పెట్టాలని ఆయన ప్రిన్సిపాల్‌ను సూచించారు. హాజరు పట్టిని పరిశీలించగా 8 మంది విద్యార్థులు హాజరు కాకపోవడాన్ని ఆయన గమనించారు.

## పశు సంవర్ధక శాఖకు పట్టని ముస్తాబు



సీతంపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మన్యం జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నప్పటికీ పశుసంవర్ధక శాఖ అధికారులకు ముస్తాబు కార్యక్రమం పట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం వెటర్నరీ డిస్పెన్సరీలకు కార్యాలయ నేమ్ బోర్డులు కూడా లేకపోవడం పరిసరాలు పరిశుభ్రంగా లేని పరిస్థితి నెలకొంది ధోని భాయ్, చిన్న బగ్గా, పోల్ల గ్రామాలలో వెటర్నరీ డిస్పెన్సరీలు నిర్వహిస్తున్నారు. ముగ్గురు డాక్టర్లు విధులు నిర్వహించవలసి ఉన్న ఈ డిస్పెన్సరీలో డాక్టర్ లేని పరిస్థితి నెలకొంది. దీంతోపాటు ఏడి పోస్ట్ కూడా డిప్యూటేషన్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పశుసంవర్ధక శాఖ నిర్వహణ ఆశించిన స్థాయిలో అందడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తిస్థాయిలో రెగ్యులర్ డిస్పెన్సరీ డాక్టర్ల నియమించి రెగ్యులర్ ఏడి కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎస్సై



సంతకవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండలంలో వాసుదేవపట్నం గ్రామంలోని కస్తూరిభా ఉన్నత పాఠశాలను ఎస్సై గోపాలరావు సందర్శించారు. విద్యార్థులందరికీ గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి చెప్పారు. మాదకద్రవ్యాలు దుర్వినియోగ నివారణపై చర్చించారు. మాదకద్రవ్యాలను ఎవరైన వాడినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. సైబర్ నేరగాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాల దశలోనే కళ్ళను సంరక్షించుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి చిన్నవాడు ..గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కళ్ళద్దాల పంపిణీ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతి విద్యార్థి పాఠశాల దశలోనే కళ్ళను సంరక్షించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 15 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జె.చిన్నవాడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏడాది కోసారి కంటి పరీక్షలు చేసుకొని కళ్ళను సంరక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారి డా. ఎన్ నందిని మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న వారంతా తప్పనిసరిగా కంటి అద్దాలను ధరిస్తూ సమతుల ఆహారం భుజిస్తూ, సరైన వెలుతురులో చదువుకుంటూ, మొబైల్స్‌కు దూరంగా ఉండటం వల్ల వారు కంటి చూపును కాపాడుకోవచ్చు అన్నారు. ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కే దాస్ మాట్లాడుతూ మండలంలో 70 పాఠశాలలో 4700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న 389 మందికి కళ్లద్దాలు పంపిణీ చేయుటకు సిద్ధం చేశామన్నారు. ఈ నెలాఖరు లోపల అందరికీ కళ్లద్దాలు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. విద్యార్థులకు 'కంటి ఆరోగ్యం సంరక్షణ'పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.నాగరాజు, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.భాగ్యవతి ఆరోగ్య కార్యకర్త పి.గణేశ్వరరావు, ఆశా కార్యకర్త ఎస్.సరోజినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రజకులకు ఇచ్చిన ఎస్సీ హామీపై తీర్మానం చేయాలి



### శ్రీకాకుళం జిల్లా రజక సంఘం అధ్యక్షులు రామారావు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రజకులకు ఇచ్చిన హామీ ఎస్సీ రిజర్వేషన్ బిల్లును తీర్మానం చేయాలని మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళం జిల్లా రజక సంఘం అధ్యక్షులు నౌపడ రామారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో 18 రాష్ట్రాలు 3 కేంద్ర పాలిత రాష్ట్రాల్లో రజకులు ఎస్సి హోదా కల్గి ఉన్నారని గుర్తు చేశారు. ఒకే దేశం ఒకే జీఎస్టీ అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే దేశంలో ఒకే రజక సామాజిక వర్గానికి ఒకటే రిజర్వేషన్ కల్పించాలని కోరారు. మన రాష్ట్రంలో 95 శాతం రజకులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ కి అనుకూలంగా ఉన్నారు. ఇప్పటికీ రెండు సార్లు మా రజకులకు ఎస్సీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చి నేరవేర్చలేదు. మొన్న గడిచిన సార్వత్రిక ఎలక్షన్ ముందు బీసీ సభలో మా రజకులుకు ఎస్సి హోదాతో పాటు అనేక డిమాండ్లను నెరవేర్చుతానని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చారని రామారావు గుర్తు చేశారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు కావస్తుందని రాష్ట్రంలో ఉన్న రజకులకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనైనా తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తారని జిల్లా రజక సంఘాల తరుపున ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ రాష్ట్రంలో వివిధ నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ ఆసుపత్రిలో దేవాలయాల్లో ధోబి కాంట్రాక్టర్లను ధోబీ పోస్టులు రజకులకే కేటాయించాలని రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి ఎన్.సింహాచలం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి గ్యారెంటీ కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని రద్దుచేసి కొత్తగా వి బి జి రామ్ జి ఉపాధి చట్టాన్ని తీసుకొచ్చి గ్రామీణ, పేద ప్రజలకు ఉపాధి గ్యారెంటీ లేకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తున్నప్పటికీ వంద రోజులు పని పూర్తి కల్పించలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఉపాధి కోసం కేటాయించకపోతే కేంద్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించక ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం ఉపాధి కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలని డిమాండ్ సాధన కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెలో ఉపాధి కూలీలు, రైతులు, గిరిజన ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరంగి రవి, ధర్మారావు బిడ్డిక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ భవిష్యత్తు బిజెపితోనే సాధ్యం

### విక్రమపురంలో మాచర్ల మహేష్ పరిచయ వేదిక

### ..నియోజకవర్గ సమీక్షలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు



వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: భారతదేశ భవిష్యత్తు బిజెపి పార్టీతోనే సాధ్యమని, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారత్ వికసిల్లుతుందని పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని విక్రమపురం గ్రామం సర్పంచ్ మాచర్ల మహేష్ నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన పాలకొండ నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోడీ నాయకత్వంలో భారత దేశంలో 194 సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారికి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అభివృద్ధికి కేరాఫ్‌గా బిజెపి పార్టీ ముందడుగు వేస్తుందని, ఆ దిశలోనే మోడీ నాయకత్వంతో దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఆయన నాయకత్వాన్ని మెచ్చి ప్రజలు ఆయనకు మూడుసార్లుగా ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారని, అదే ఆయన ఘనతని ఆయన కితాబిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తుందని అందులో ఉపాధి హామీ పథకం, రైతు భరోసా, జనాధన్ ఖాతాలు , జలజీవన్ మిషన్, అంగన్వాడి ,అమృత సరోవర్, పోస్టల్ సేవలు ,కర్షకులకు, కార్మికులకు మరెన్నో సరికొత్త పథకాలు వంటి ప్రయోజనకర అంశాలను బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం అందజేసే పథకాలను ప్రచారం చేసుకోకపోవడంలో వెనుకబడి పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను ప్రజల దృష్టిలో ఉంచి, ప్రచారం ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ తన సత్తాను చాటుతుందని ఇందుకు పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.



### మహేష్ చేరిక... బిజెపికి బలం

విక్రంపురం సర్పంచ్ మాచర్ల మహేష్ ఇటీవల బిజెపి పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయిందని జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఉన్నతమైన పదవులో ఉన్నప్పటికీ, బిజెపి పార్టీకి ఆకర్షితులై చేరడం ఎంతో శుభపరిణామమని ఆయన మహేష్ ను కొనియాడారు. సున్నిత మనస్తత్వం, పరిపాలన దక్షుడు, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే నాయకుడు పార్టీలో చేరడం పట్ల పార్టీకి మరింత బలం పెరిగినట్లు అయిందని ఆయన అన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తాను మోడీ నాయకత్వానికి ముగ్దుడినై తాను బిజెపి పార్టీలో చేరాననీ ,అందరి సహకారంతో పార్టీ ని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బి.సీతామాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గార రమణమ్మ, ఉపాధ్యక్షులు కొత్తకోట తిరుపతిరావు, సీనియర్ నాయకులు హిమరిక ప్రసాద్ వివిధ మండల అద్యక్షులు, జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్‌పై అవగాహన



పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు, ఎస్ఐ కె.మధుసూదనరావు ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదనరావు మాట్లాడుతూ డ్రగ్స్ మనిషి జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుందని, దీనిని అందరూ విడనాడాలని సూచించారు. విద్యార్థులు బాల్యంలో మంచిగా మెలగాలని, చెడు వ్యక్తులకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి అలవాట్లతో బుద్ధిగా చదువుకొని జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనార్ధాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు మాట్లాడుతూ గంజాయి, నల్లమందు, మద్యం, సిగరెట్, గుట్కా, పాన్ పరాగ్, ఖైనీ సేవించడం జీవితాన్ని అధోగతి పాలు చేస్తుందని, చెడు వ్యసనాలు జీవితాన్ని దుర్భరం చేస్తుందని, కుటుంబాన్ని సర్వనాశనం చేస్తుందని, నమ్ముకున్న వాళ్ళని నట్టేట ముంచుతుందని, వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఉప విద్యాశాఖాధికారి విలియమ్, ఎన్ టి రామారావు, అప్పారావు, జగన్, శేఖర బాబు, రజనీకాంత్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కృష్ణమూర్తి సమక్షంలో రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే మార్గంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌కు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుండి 516 అర్జీలు వచ్చినట్లు కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా రైతు సోదరులు తమ భూ సంబంధిత సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాలలో ఉన్న తప్పులు, భూ హద్దుల వివాదాలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పట్టాదారు పాసు పుస్తకాలలోని తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ప్రజాదర్బార్ ఎంతో ఉపయోగపడిందని రైతులన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవింద రావు మాట్లాడుతూ రైతుల భూమి సమస్యలు పరిష్కారం కాకుండా వారి జీవనోపాధి మెరుగుపడదని, ప్రతి అర్హుడైన రైతుకు న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునే వేదికగా ప్రజాదర్బార్‌ను నిరంతరం కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు ఆర్డీవో కృష్ణమూర్తి, ఎమ్మెల్యే గోవిందరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధికారులు, సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో మిగులు సీట్లు ప్రవేశానికి దరఖాస్తులు

ఆమదాలవలస, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)





ఆమదాలవలస మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశానికి ఖాళీగా ఉన్న మిగులు సీట్లు భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి రత్నకుమారి మంగళవారం తెలిపారు. 5వ తరగతి ప్రవేశానికి 40 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు, 6,7,8 తరగతులకు మిగిలిన సీట్లు ప్రవేశ పరీక్షకు మార్చి 4 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలైన అక్కు పల్లి బాలురు 40 సీట్లు, అంపోలు బాలురు 80 సీట్లు, టెక్కలి బాలికలు 80 సీట్లు, కోటబొమ్మాళి బాలురు 40 సీట్లు, సంతబొమ్మాళి బాలురు 40 సీట్లు, పలాస బాలికలు 40 సీట్లు, పాతపట్నం బాలికలు 40 సీట్లు, పొందూరు బాలురు 40 సీట్లు, శ్రీకాకుళం బాలికల 40 సీట్లు, నరసన్నపేట బాలురు 40 సీట్లు ఐదవ తరగతి ప్రవేశానికి సీట్లు ఉన్నాయన్నారు. 202627 విద్యా సంవత్సరానికి 6,7,8 తరగతుల ప్రవేశానికి ఖాళీ సీట్లు ఉన్నాయన్నారు. అర్హత గల అభ్యర్థులు వెంటనే ఆన్లైన్లో మార్చి 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఆయా గురుకుల పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



వెచ్చా జయంతి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో భాగంగా అర్ కె అకాడమీ వైజాగ్, సోంపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఉదయం టాస్ గెలిచి సోంపేట బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 126 పరుగులకి ఆలౌట్ కాగా వైజాగ్ బౌలర్ అఖిల్ 3 వికెట్లు తీసుకోగా సోంపేట బాట్స్‌మెన్ హరి 48 పరుగులు చేశారు. అనంతరం 127 పరుగుల లక్ష్యంతో వైజాగ్ జట్టు కేవలం 16.2 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసారు. అఖిల్ 30 పరుగులతో పాటు 3 వికెట్లు తీసుకున్నందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాచ్‌గా ఎన్నుకోబడ్డారు. అంపైర్లుగా మన్మథ, ప్రేమ్ వ్యవహారించారు. మ్యాచ్ కేశవరావు కాళ్ళ దిలీప్ యాదవ్, బత్తిన కృష్ణయ్య, షేక్ మున్నా ఆధ్వర్యంలో జరిగింది.

# శ్రీకాకుళం వార్త



## వాలెంటైన్స్ డే సందర్భంగా బజార్

గార, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భారత దేశ వ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం అమెజాన్ బజార్ ఈ వాలంటైన్స్ డేని ఇంతకు ముందు కంటే సులభం చేస్తోంది. ఫిబ్రవరి 6 నుండి ప్రారంభించి 14 వరకు కొనసాగే ఈ సంబరంలో, కస్టమర్లు సృజనాత్మకమైన వాలంటైన్స్ డే బహుమతుల కలెక్షన్‌ను అతి తక్కువగా రూ.99 ధరలకి కనుగొనవచ్చు. స్నేహితుడి కోసం ప్రశంశపూర్వకమైన చిహ్నం కోసం అన్వేషిస్తున్నా, భాగస్వామి కోసం ప్రణయభరితమైన చర్యను పరిశీలిస్తున్నా, లేదా కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకమైన బహుమతి గురించి అన్వేషిస్తున్నా, ప్రతి భారతీయుడు తమ ప్రేమను వ్యక్తం చేయడంలో సహాయపడటానికి అమెజాన్ బజార్ నాణ్యత మరియు అందుబాటులో ధరలను ఒక చోట చేర్చింది. ఫ్యాషన్ రోజూవారీ యాక్సరీస్‌లో కనుగొనడం నుండి, షాపర్స్ అత్యంత అందుబాటులో ఉండే ఎంపికను కూడా అన్వేషించవచ్చు, అన్ని ఆర్డర్స్‌పై అదనపు క్యాష్ బ్యాక్, ఉచిత డెలివరీని ఆనందించవచ్చు. అతి తక్కువ ధరలు మరియు అమెజాన్ వారి నమ్మకమైన షాపింగ్ అనుభవంతో, అమెజాన్ బజార్ భారతదేశం యొక్క ముఖ్యమైన గమ్యస్థానంగా నిలిచింది మరియు మీరు ప్రేమించిన వారి కోసం గుర్తుండిపోయే బహుమతులను అందిస్తోంది.

## వానర చేష్టలు.. భయాందోళనలో విద్యార్థులు



రణస్థలం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండల కేంద్రం జె.ఆర్.పురంలో ఓ వానరం గత కొన్ని రోజులుగా కలకలం రేపుతోంది. మంగళవారం ట్వింకిల్ స్కూల్ సమీపంలో వానరం కనిపించింది. ఒక్కసారిగా వానరం రావడంతో విద్యార్థులు భయాందోళన చెందారు. విద్యార్థులు ఒకవైపు వానర చేష్టలను ఆశ్చర్యంగా చూస్తూ మరోవైపు భయంతో వానరుణ్ణి గమనించారు. వానరం మాత్రం పిల్లలు వేసే పళ్ల దర్జా తింటూ చాలా సేపు ఆయా పరిసరాల్లోనే తిరిగింది. ఏది ఏమైనా వానరం వలన ఏ సమయంలో ఎటువంటి ఇబ్బంది కలుగుతుందోనని స్థానికులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

## లడ్డు రాజకీయానికి ఫుల్‌స్టాప్ పెట్టండి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు వ్యవహారంపై ఇంకా రాజకీయం కొనసాగించడం తగదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఫుల్‌స్టాఫ్ పెట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సి నర్తు రామారావుతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిట్ నివేదికలో తేటతెల్లం అయినప్పటికీ కల్తీ పేరుతో మరో రాజకీయ అంకానికి తెరలేపి హిందువుల మనోభావాలు దెబ్బతీయవద్దని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు భేషరతు క్షమాపణలు చెప్పాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మెట్లు బదులు మనసులో ఉన్న మలినాలను కడగాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన గాలికొదిలేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పాలన బ్రిటిష్ పాలన తలపిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ తడక యశోద, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ప్రత్తి అన్వేష్, కారంగి మోహనరావు, బలివాడ ప్రకాష్ పట్నాయక్, తడక జోగారావు, ప్రియా నాయక్, చల్ల దేవరాజు, కాళ్ల సత్యం, త్రినాధ్‌రెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి ఎరువులను వాడవద్దు : ఏఓ సింహాచలం



పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండలంలోని ఆర్ఎల్ పురం, పాతపట్నం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు రాయితీ మీద జిప్సం అందించబడుతుందని, అదేవిధంగా రైతులు విచ్చలవిడిగా మొక్కజొన్న పంటలో ఎరువుల వాడకం చేయవద్దని సూచించారు. గ్రామాల్లోని వరి, కట్టి జనుము పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకుడు శరత్, అంపోలు మధు, గోల సంజీవ్, జనార్ధన, శ్యామ్ సుందర్‌రావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి సురేష్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన అన్నెపు ఉమామహేశ్వరరావు



పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్‌గా నియ మితులైన పసుపులేటి సురేష్ సింగ్‌కు పాతపట్నం నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు శుభా కాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. అలాగే విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం వేములవలసలో జరిగిన కిసాన్ మోర్చా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, బిజెపి కిషన్ మోర్చా శ్రేణులన్నీ ఏకతాటిపైకి వచ్చి పనిచేయాలని, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవ తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన మైలురాయి -ఉప విద్యాశాఖాధికారి విలియమ్

పాతపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



పదవ తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన మైలురాయని టెక్కలి ఉప విద్యాశాఖాధికారి పి.విలియమ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల పట్ల భయం కంటే అవగాహన, ప్రణాళికలు ఉంటే మంచి మార్కులు సాధించడం చాలా సులభమని, విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. పరీక్షా విధానంపై అవగాహన, ముందుగా సిలబస్ మరియు క్వశ్చన్ పేపర్ మోడల్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఏ విభాగానికి ఎంత సమయం కేటాయించాలో ముందే ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఖచ్చితమైన టైమ్ టేబుల్ వేసుకుని చదవాలని, ఏ సబ్జెక్టు కష్టంగా అనిపిస్తుందో దానికి ఎక్కువ సమయం కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆమదాలవలస పురపాలక సంఘం**

**ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు**

రేఖా నెం. 35/2026/E2 తే 10/02/2026 దీ

ఆమదాలవలస పురపాలకసంఘం ప్రధాన మంచి నీటి సరఫరా వనరులు అయిన అలమాజిపేట పంప్ హౌస్ వద్ద రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి ఏర్పడకుండా గతం లో వలె ముందస్తు చర్యగా వంశదార నదిలో నీటిని నిలువ చేయు నిమిత్తం అవతల ఒడ్డులో ఉన్న నీటిని క్రాస్ బండ్ ఏర్పాటు చేసి ఇవతల ఉన్న ఇన్ ఫిల్టరేషన్ గేలరీస్ మరియు ఇన్ ఫిల్టరేషన్ బావులు వైపు నీటిని మళ్లించుటకు కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

సాధారణ నిధులు అంచనా కాంట్రాక్ట్ విలువ : 2,88,602.00

| | | |
|---|---|---|
| 1 | బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది: | 11.02.2026, ఉ.గం.11.00 లకు |
| 2 | బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది: | 18.02.2026, మ.గం.1.00 లకు |
| 3 | బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది : | 18.02.2026, మ.గం.3.00 లకు |
| 4 | బిడ్ తెరుచు తేది: | 18.02.2026, సా.గం.4.00 లకు |

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

సం/- కమీషనరు

ఆమదాలవలస పురపాలక సంఘం

